SK1 one NEWS HD

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY

జాతీయ తెలుగు దినపత్రిక

RNI APTEL / 2018/76380

ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా

CIRCULATED AT ANDHRAPRADESH / TELANGANA AND NEW DELHI | గురువారం 14 డిసెంబర్, 2023 | సంపుటి : 5 / సంచిక : 283 / పేజీలు : 8 / వెల : రూ.2/-






## రూ.25 లక్షల వరకూ
# ఆరోగ్యశ్రీ

- వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకూ ఉచిత చికిత్స
- ఈ నెల 18న కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సీఎం
- ఆంధ్రప్రదేశ్‌లో ఇది చరిత్రాత్మక నిర్ణయం
- ఆరోగ్యం, విద్య అన్నవి ప్రజలకు ఒక హక్కుగా లభించాలి
- ఈ హక్కులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత...
- అత్యంత మానవీయ దృక్పథంతో ముందడుగు వేస్తోంది
- 19నుండి ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు కూడా పాల్గొనాలి
- ప్రతి ఇంటికీ ఆరోగ్యశ్రీకార్డుల పంపిణీ జరుగుతుంది
- వైఎస్సార్‌ఆరోగ్యశ్రీ యాప్‌ను ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకోవాలి
- ఆరోగ్యశ్రీపై అధికారులతో సీఎం సమీక్ష

**అమరావతి :** ఆరోగ్యశ్రీపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద రూ.25 లక్షల వరకూ ఉచిత చికిత్స అందించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ఈ నెల 18న సీఎం ప్రారంభించనున్నారు. సమీక్షలో సీఎం జగన్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో ఇది చరిత్రాత్మక నిర్ణయం. ఆరోగ్యం, విద్య అన్నవి ప్రజలకు ఒక హక్కుగా లభించాలి. ఈ హక్కులను కాపాడటం ప్రభుత్వ బాధ్యత. అందుకనే అధికారంలోకి వచ్చిన రోజు నుంచే ప్రభుత్వం ఈ అంశాలపై విశేష కృషి చేసింది. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కింద ప్రభుత్వం చేస్తున్న ఖర్చులే దీనికి ఉదాహరణ. దీంట్లో భాగంగానే వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కింద రూ.25 లక్షల ..2లో..

## లోక్‌సభలో...
### పబ్లిక్ గ్యాలరీ నుంచి సభలోకి దూకిన దుండగులు
# కలకలం..!
## పార్లమెంట్‌లో భద్రతా వైఫల్యం తీవ్ర కలకలం సృష్టించింది

- పార్లమెంట్‌పై ఉగ్రదాడి జరిగి 22 ఏళ్లు పూర్తయిన రోజే..
- ఎంపీలు కూర్చునే టేబుళ్లపైకి ఎక్కి 'నల్ల చట్టాలను బంద్ చేయాలి' అని నినాదాలు
- ఈ ఘటనతో అప్రమత్తమైన ఎంపీలు వారిని చుట్టుముట్టి పట్టుకున్నారు
- పసుపు, ఎరుపు రంగుల పొగను (టియర్ గ్యాస్) వదిలారు
- భద్రతా సిబ్బంది వెంటనే అదుపులోకి తీసుకున్నారు..
- కొత్త పార్లమెంట్ భవనంలో భద్రతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి



లోక్?సభ సమావేశాలు జరుగుతున్న వేళ కలకలం రేగింది. లోక్?సభలో భద్రతా వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపించింది. నిండు సభలో దూసుకొచ్చిన ఆగంతకులు టియర్ గ్యాస్ లీక్ చేశారు. వెంటనే నిందితులను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. గ్యాస్ లీకైన వెంటనే అక్కడున్న ఎంపీలు భయంతో పరుగులు తీశారు. పార్లమెంట్ పై దాడికి 22ఏళ్లు పూర్తైన వేళ ఈ సంఘటన చోటు చేసుకోవడంతో అందరిలో తీవ్ర ఆందోళన నెలకొంది.

**ఢిల్లీ:** పార్లమెంట్‌పై ఉగ్రదాడి జరిగి 22 ఏళ్లు పూర్తయిన రోజే.. మరోసారి లోక్‌సభలో భద్రతా వైఫల్యం చోటుచేసుకోవడం తీవ్ర కలకలం రేపింది. బుధవారం లోక్‌సభలో ఇద్దరు దుండగులు గందరగోళం సృష్టించారు. ఓ వ్యక్తి పబ్లిక్ గ్యాలరీ నుంచి లోక్‌సభలోకి దూకగా.. మరో వ్యక్తి గ్యాలరీ నుంచి ఒక రకమైన పొగను వదిలి భయభ్రాంతులకు గురిచేశాడు. లోక్‌సభలోకి దూకిన వ్యక్తి.. ఎంపీలు కూర్చునే టేబుళ్లపైకి ఎక్కి 'నల్ల చట్టాలను బంద్ చేయాలి' అని నినాదాలు చేసినట్లు సమాచారం. ఈ ఘటనతో అప్రమత్తమైన ఎంపీలు వారిని చుట్టుముట్టి పట్టుకున్నారు. అనంతరం భద్రతా సిబ్బందికి అప్పగించారు. ఈ ఘటనతో వెంటనే స్పీకర్ సభను వాయిదా వేశారు. జీరో అవర్‌లో భాజపా ఎంపీ ఖగేన్ ముర్ము మాట్లాడుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మరోవైపు, అదే సమయంలో పార్లమెంట్ భవనం బయట ఇద్దరు వ్యక్తులు కూడా ఆందోళనకు యత్నించారు. పసుపు, ఎరుపు రంగుల పొగను వదిలారు. దీంతో వారిని భద్రతా



సిబ్బంది వెంటనే అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఓ మహిళ కూడా ఉన్నట్లు దిల్లీ పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై ఎంపీలు స్పందిస్తూ పార్లమెంట్‌లో భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. "ఇద్దరు వ్యక్తులు గ్యాలరీ నుంచి వచ్చి పసుపు రంగు గ్యాస్‌ను వదిలారు. ఎంపీలు వెంటనే వారిని పట్టుకున్నారు. ఈ ఘటనతో కొత్త పార్లమెంట్ భవనంలో భద్రతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి" అని కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగొయ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. సరిగ్గా 22 ఏళ్ల క్రితం ఇదే రోజున పార్లమెంట్‌పై ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. 2001 డిసెంబరు 13న లష్కరే తొయిబా, జైషే మహ్మద్ ముఠాలకు చెందిన ఉగ్రవాదులు పార్లమెంట్ ప్రాంగణంలోకి చొచ్చుకొచ్చి కాల్పులు జరిపారు. ఈ ఘటనతో దేశం ఉలిక్కిపడింది. ఈ దాడిలో 9 మంది అమరులయ్యారు. వీరిలో ఆరుగురు దిల్లీ పోలీసులు కాగా.. ఇద్దరు పార్లమెంట్ సెక్యూరిటీ సిబ్బంది, ఒక తోటమాలి ప్రాణాలు కోల్పోయారు. తక్షణమే స్పందించిన భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపి ముష్కరులను హతమార్చారు.



## ఉద్దానం కిడ్నీ బాధితులకు
# అండగా జగన్ సర్కార్..

- అందుబాటులోకి అత్యాధునిక కిడ్నీ ఆసుపత్రి
- కిడ్నీ బాధితుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా వేగంగా అడుగులు
- ఇన్నాళ్లుగా ఎదురుచూసిన బాధితులకు ఉపశమనం దొరికింది
- కిడ్నీ బాధితుల కోసం 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి గ్రీన్ సిగ్నల్
- వీటి నిర్మాణం కోసం రూ. 50 కోట్లు కేటాయిస్తూ ఏపీ సర్కార్ ఉత్తర్వులు జారీ
- దశాబ్దాలుగా కిడ్నీవ్యాధుల వెతలు తీర్చేందుకు ఓ బృహత్తర ప్రయత్నం మొదలైంది

2

## మధ్యప్రదేశ్ సీఎం ప్రమాణస్వీకారం..
# హాజరైన ప్రధాని మోదీ

**భోపాల్ :** మధ్యప్రదేశ్ నూతన ముఖ్యమంత్రిగా మోహన్ యాదవ్ ప్రమాణస్వీకారం చేశారు. భోపాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధానితో పాటు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా,బీజేపీ నేషనల్ చీఫ్ జేపీ నడ్డా యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్,కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తదితర ప్రముఖులు ప్రమాణ స్వీకారానికి విచ్చేశారు.



# మార్పుకు సిద్దంగా...
# ఏపీ ప్రజలు..!

- శ్రీపెరంబదూర్లోని శ్రీరామానుజార్ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు
- సమానత్వం కోసం పాటుపడిన శ్రీరామానుజుల వారి జన్మస్థలానికి రావడం తన అదృష్టం
- అందరికీ మంచి జరగాలి.. తాను కష్టంలో ఉన్న సమయంలో ప్రజలు ఇచ్చిన మద్దతు మరిచిపోలేను
- ఎపి ప్రజలు మార్పు తేవాలనే విషయంలో స్పష్టతతో ఉన్నారు..
- 5ఏళ్ల పాటు రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని భర్తీ చేసుకోవాలంటే సమర్ధవంతమైన నాయకత్వం కావాలి
- అందరి సహకారంతో రాష్ట్రాన్ని కాపాడుకుంటాం : చంద్రబాబునాయుడు





తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారు శ్రీపెరంబదూర్లోని శ్రీరామానుజార్ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. సమానత్వం కోసం పాటుపడిన శ్రీరామానుజుల వారి జన్మస్థలానికి రావడం తన అదృష్టం అని చంద్రబాబు అన్నారు. అందరికీ మంచి జరగాలని తాను ప్రార్థించినట్లు తెలిపారు. తమిళనాడులో తనకు లభించిన ఘన స్వాగతంపై చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. తాను కష్టంలో ఉన్న సమయంలో ప్రజలు ఇచ్చిన మద్దతు మరిచిపోలేనని తెలిపారు. ధర్మాన్ని రక్షించు కునేందుకు.. తెలుగు జాతి కోసం ముందుండి పనిచేస్తాను అని చంద్రబాబు అన్నారు. ఎపి ప్రజలు మార్పు తేవాలనే విషయంలో స్పష్టతతో ఉన్నారని, 5ఏళ్ల పాటు రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని భర్తీ చేసుకోవాలంటే సమర్ధవంతమైన నాయకత్వం కావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు తెలిపారు. అందరి సహకారంతో రాష్ట్రాన్ని కాపాడుకుంటామని చెప్పుకొచ్చారు. చెన్నై విమానాశ్రయం వద్ద స్థానిక ప్రజలు,అభిమానులు చంద్రబాబు నాయుడుకు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఇదిలా ఉంటే ఏపీ స్కిల్ డెవలప్మెంట్ స్కామ్‌లో అరెస్ట్ అయి బెయిల్ మీద బయటకు వచ్చిన చంద్రబాబు ముందుగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆ తరవాత విజయవాడ కనకదుర్గమ్మకు మొక్కులు చెల్లించుకున్న విషయం మనకు తెలిసిందే. ఆ తరువాత సింహాచలం అప్పన్న, శ్రీశైలం మల్లిఖార్జున స్వామి దర్శనాన్ని చేసుకున్నారు. ఇలా నెల మొత్తం ఆధ్యాత్మిక భావనతో పర్యటనలు చేస్తూ కుటుంబంతో గడుపుతున్నారు. ఇదిలా ఉంటే మన్నటి వరకూ రాజకీయాలు మాట్లాడను అని చెప్పిన బాబు చెన్నై పర్యటనతో రాజకీయంగా మాటల అస్త్రాలు ఎక్కుపెట్టేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. మరి భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉండబోతుందో తెలియాలంటే మరి కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

## ఆడిట్ రిపోర్టులే శ్వేత పత్రాలు..
## రాహుల్ మాట ఇప్పుడు...
# ఎక్కడికి పోయింది..?

### ప్రతిఏటా తాము ఇచ్చిన ఆడిట్ రిపోర్ట్ శ్వేతపత్రం కాదా అంటూ కేటీఆర్ ప్రశ్నలు

- ప్రతి బడ్జెట్‌లో అప్పులపై అసెంబ్లీలో ఉంటుంది
- కాంగ్రెస్ నేతలు చదవకపోతే తాము ఏం చేస్తాం
- హామీలు ఇచ్చినప్పుడు కాంగ్రెస్ వాళ్లకు తెలియదా..?
- లెక్కలు వేసుకోకుండానే హామీలు ఇచ్చారా?
- తాము ఉన్నప్పుడు ఉన్న పరపతి ఇప్పుడు ఎక్కడ పోయింది
- పరపతి లేకుండా తమకు కూడా అప్పులు పుట్టవు కదా..
- 24 గంటల్లో రుణమాఫీ అని రాహుల్ గాంధీ చెప్పారు..

2 లో

### కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ముందే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటలయుద్ధం మొదలైంది. శాఖలవారీగా శ్వేతపత్రాల విడుదలకు కాంగ్రెస్ యాక్షన్‌ప్లాన్ రెడీ చేసుకుంటోంది. ఈ సమయంలో కాంగ్రెస్ శ్వేతపత్రాలపై మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు సంధించారు.





సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
RNI APTEL / 2018/76380



# ఉద్దానం కిడ్నీ బాధితులకు అండగా జగన్ సర్కార్..

**అందుబాటులోకి అత్యాధునిక కిడ్నీ ఆసుపత్రి...కిడ్నీ బాధితుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా వేగంగా అడుగులు**

**ఇన్నాళ్లుగా ఎదురుచూసిన బాధితులకు ఉపశమనం దొరికింది...కిడ్నీ బాధితుల కోసం 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి గ్రీన్ సిగ్నల్**

**వీటి నిర్మాణం కోసం రూ. 50 కోట్లు కేటాయిస్తూ ఏపీ సర్కార్ ఉత్తర్వులు జారీ...దశాబ్దాలుగా కిడ్నీవ్యాధుల వెతలు తీర్చేందుకు ఓ బృహత్తర ప్రయత్నం మొదలైంది**

**సరైన వైద్యం అందక, చికిత్సల కోసం దూర దూరాలు ప్రయాణం చేయలేక, ఆర్థిక స్తోమత లేక ఉద్దానం వాసులు పడే నరకయాతనను చూసి చలించిపోయారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్. అధికారంలోకి వచ్చిన వెంటనే కిడ్నీ వ్యాధిగ్రస్తుల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తున్నారు.**

శ్రీకాకుళం జిల్లాలోని ఉద్దానం ప్రాంతం పేరెత్తుతేనే కిడ్నీ బాధితులు గుర్తుకొస్తారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడ లేనంతగా ఆ ప్రాంతంలో అత్యధిక సంఖ్యలో కిడ్నీ బాధితులు ఉండటమే ఇందుకు కారణం. కిడ్నీ బాధితుల సమస్యను శాశ్వతంగా పరిష్కరించే దిశగా వేగంగా అడుగులు ముందుకు పడుతున్నాయి. ఇన్నాళ్లుగా ఎదురుచూసిన బాధితులకు ఉపశమనం దొరికింది. కిడ్నీ బాధితుల కోసం శ్రీకాకుళం జిల్లా పలాసలో 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అత్యాధునిక హంగులతో కూడిన ఆసుపత్రితో పాటు రీసెర్చ్ సెంటర్, డయాలసిస్ యూనిట్ అందుబాటులోకి రానుంది. వీటి నిర్మాణం కోసం రూ. 50 కోట్లు కేటాయిస్తూ ఏపీ సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. దశాబ్దాలుగా కిడ్నీవ్యాధుల వెతలు తీర్చేందుకు ఓ బృహత్తర ప్రయత్నం మొదలైంది. ఏళ్లకు ఏళ్లుగా అనేక అనారోగ్య సమస్యలతో సతమతం అయ్యే ఉద్దానం ప్రజలకు అత్యాధునిక వైద్యం అందుబాటులోకి వచ్చింది. ఉద్దానం కిడ్నీ బాధితులకు ఒకపక్క సురక్షితమైన తాగునీటిని అందించడమే కాకుండా అత్యున్నత ప్రమాణాలతో 200 పడకల సూపర్ స్పెషాలిటీ కిడ్నీ ఆసుపత్రి, రీసెర్చ్ సెంటర్‌ను శ్రీకాకుళం జిల్లా పలాసలో ఏర్పాటు చేసింది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. పాదయాత్ర సందర్భంగా ఉద్దానం ప్రాంతంలో పర్యటించిన వైఎస్ జగన్ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, కిడ్నీ బాధితులకు రూ.10 వేలు ఫించన్‌తో ఆత్యాధునిక ఆసుపత్రి నిర్మిస్తామన్నారు. మాట ఇచ్చిన ప్రకారమే అధికారం చేపట్టిన మూడు నెలల్లోపే సెప్టెంబర్ 6, 2019న ఉద్దానంలో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్, రీసెర్చ్ సెంటర్ కు పునాదివేసారు సీఎం జగన్. నిర్మాణం పూర్తి చేసుకున్న భవనానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా డాక్టర్ వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ హాస్పటల్ ప్రారంభమైంది. ఉద్దానం ప్రజలకు ఆధునిక వైద్యాన్ని అందించనుంది. దశాబ్దాలుగా కిడ్నీ సమస్యలతో సతమతం అవుతున్న ఉద్దానం ప్రజల ఆరోగ్యరక్ష సంకల్పం నెరవేరతోంది. ఈ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ద్వారా కిడ్నీ వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల



చికిత్సలను అందించనున్నారు. అంతేకాదు వ్యాధి మూలాలను కనుగొనేందుకు పరిశోధనలు చేయడానికి వీలుగా అత్యంత అధునిక టెక్నాలజీతో కూడిన పరికరాలను ప్రభుత్వం సమకూర్చింది. ఈ ఆసుపత్రి నిర్మాణం, కిడ్నీ వ్యాధుల పరిశోధన కోసం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, జార్జ్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్, టెక్నాలజీ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ TRI లతో 2019లో రాష్ట్ర ప్రభుత్వం అవగాహనా ఒప్పందం చేసుకుంది. సరైన వైద్యం అందక, చికిత్సల కోసం దూర దూరాలు ప్రయాణం చేయలేక, ఆర్థిక స్తోమత లేక ఉద్దానం వాసులు పడే నరకయాతనను చూసి చలించిపోయారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్. అధికారంలోకి వచ్చిన వెంటనే కిడ్నీ వ్యాధిగ్రస్తుల సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తున్నారు. డా.వైఎస్సార్ కిడ్నీ రీసెర్చ్ హాస్పటల్‌ను రూ.85 కోట్ల అంచనా వ్యయంతో, సుమారు 3.8 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో, నాలుగు అంతస్తుల్లో, 200 పడకల సామర్థ్యంతో నిర్మించారు. ఇందులో 98 సాధారణ పడకలు, 102 ICU, పే రూమ్స్ పడకలు ఉంటాయి. గ్రౌండ్ ఫ్లోర్ లో 10 జనరల్ బెడ్స్‌తో క్యాజువాలిటీ, ఆసుపత్రి స్టోర్, మెడికల్, సెంట్రల్ ల్యాబులు, మెకనైజ్డ్ లాండ్రీ ఉంటాయి. ఇక, మొదటి అంతస్తులో నెఫ్రాలజీ, యూరాలజీ, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆఫీస్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలు ఉంటాయి. రెండో అంతస్తులో 44 బెడ్స్ కలిగి ఉన్న అధునాతన ICU, 44 జనరల్ బెడ్స్ తో నెఫ్రాలజీ వార్డ్, 13 బెడ్స్ తో పే రూమ్స్ ఉంటాయి. అలాగే, మూడో అంతస్తులో ఓటీ కాంప్లెక్స్, పోస్ట్ ఆపరేటివ్ ICU వార్డు (17 ICU బెడ్స్ తో), ప్రి ఆపరేటివ్ వార్డ్ (7 ICU బెడ్స్ తో), C.S.S.D, ఐసోలేషన్ యూనిట్ (8 ICU బెడ్స్ తో), బ్లడ్ బ్యాంక్ ఉన్నాయి. చివరగా నాలుగో అంతస్తులో 44 జనరల్ బెడ్స్‌తో యురాలజీ వార్డు, 13 బడ్స్‌తో పే రూమ్స్, రీసెర్చ్ ల్యాబ్స్, లెక్చర్ హాల్ ఉంటాయి. కిడ్నీ వ్యాధులకు అత్యవసర చికిత్సలు సహా అన్నీ అందించేలా అత్యాధునిక పరికరాలను ఈ ఆసుపత్రిలో అందుబాటులో ఉంచారు. CT స్కాన్, డిజిటల్ ఎక్స్ రే మిషన్ 500mA, ఎక్స్‌రే మిషన్ 300 mA, PPP మోడ్ డయాలసిస్ మెషీన్, థిలియం లేజర్ – 60 వాట్స్, యురో డైనమిక్ మిషన్, 30– వాట్ హోల్మియం లేజర్–యురాలజీ పరికరాలు ఏర్పాటు చేశారు. ఈ ఆసుపత్రిలోని డయాలసిస్ యూనిట్‌లో మొత్తంగా 40 బెడ్లు అందుబాటులో ఉన్నాయి. రోజూ నాలుగు షిఫ్టుల్లో రోజుకు 120 నుంచి 200 మందికి ఇక్కడ డయాలసిస్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. పలాస పరిశోధనా కేంద్రం, ఆసుపత్రిలో స్పెషలిస్ట్ డాక్టర్లు మొదలుకుని సాధారణ సిబ్బంది వరకూ అవసరమైన స్టాఫ్ ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 2023 జులై 3న ఉత్తర్వులు జారీ చేసింది. 47 మంది స్టాఫ్ నర్సులు, 43 మంది సపోర్టింగ్ స్టాఫ్, 41 మంది సూపర్ స్పెషలిస్టులు, స్పెషలిస్టులు, వైద్యాధికారులను రెగ్యులర్ ప్రాతిపదికన నియమించింది. ఉద్దానంలో ఇప్పటివరకు 37% మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉన్నారని గణాంకాలు చెబుతున్నాయి. పదేళ్లకు పైగా కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న వారు ఇందులో 21% ఉన్నారు. వీరికి అత్యాధునిక చికిత్స అందించడం ద్వారా ప్రాణాలు కాపాడగలం అంటున్నారు వైద్యులు.


### ఆడిట్ రిపోర్టులే శ్వేత పత్రాలు.. రాహుల్ మాట ఇప్పుడు

## ఎక్కడికి పోయింది..?

**(మొదటిపేజి తరువాయి)** అసెంబ్లీలోని BRS LP కార్యాలయంలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన KTR.. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతిఏటా తాము ఇచ్చిన ఆడిట్ రిపోర్ట్ శ్వేతపత్రం కాదా అంటూ కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. ప్రతి బడ్జెట్‌లో అప్పులపై అసెంబ్లీలో ఉంటుందని పేర్కొన్నారు. అసెంబ్లీలో పెట్టే ఆడిట్ రిపోర్ట్‌లే శ్వేత పత్రాలని.. అంతకుమించిన శ్వేతపత్రం ఉంటుందా అంటూ కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతలు చదవకపోతే తాము ఏం చేస్తామంటూ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. హామీలు ఇచ్చినప్పుడు కాంగ్రెస్ వాళ్లకు తెలియదా..? లెక్కలు వేసుకోకుండానే హామీలు ఇచ్చారా? అంటూ కేటీఆర్ పేర్కొన్నారు. తాము ఉన్నప్పుడు ఉన్న పరపతి ఇప్పుడు ఎక్కడ పోయిందంటూ ప్రశ్నించారు. పరపతి లేకుండా తమకు కూడా అప్పులు పుట్టవు కదా అంటూ చెప్పారు. రుణమాఫీపై కూడా కేటీఆర్ స్పందించారు. 24 గంటల్లో రుణమాఫీ అని రాహుల్ గాంధీ చెప్పారు.. రాహుల్ చెప్పిన మాట ఇప్పుడు ఎక్కడికి పోయిందంటూ మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు.

## మల్లారెడ్డిపై కేసు నమోదు

**హైదరాబాద్:** మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డిపై కేసు నమోదు అయ్యింది. గిరిజనుల భూములు కబ్జా చేశారని ఫిర్యాదు వచ్చిన నేపథ్యంలో శామీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌లో మల్లారెడ్డిపై



పోలీసులు ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేశారు. మల్లారెడ్డితో పాటు ఆయన అనుచరులు తొమ్మిది మందిపై కేసులు నమోదు అయినట్లు తెలుస్తోంది. శామీర్‌పేట్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ మల్కాజిరి జిల్లా మూడు చింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామంలోని సర్వేనెంబర్ 33, 34, 35లో గల 47 ఎకరాల 18 గుటల ఎస్టీ (లంబాడీల) వారసత్వ భూమిని మాజీ మంత్రి మల్లారెడ్డి, అతని బినామీ అనుచరులు 9 మంది అక్రమంగా కబ్జా చేసి, కుట్రతో మోసగించి భూమిని కాజేశారు. దీనికి సంబంధించి శామీర్‌పేట పోలీస్టేషన్‌లో ఫిర్యాదు నమోదు అయ్యింది. మొత్తం 47 ఎకరాలు కబ్జా చేశారని ఫిర్యాదులో బాధితులు పేర్కొన్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డితో పాటు అతని అనుచరులు, మల్లారెడ్డి బంధువు శ్రీనివాస్ రెడ్డి, కేశవాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ భర్త గోనె హరి మోహన్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా (డిసిఏంఎస్)జిల్లా సహకార సంఘం వైస్ చైర్మన్ శామీర్‌పేట్ మండల వ్యవసాయ సహకార సేవా సంఘం చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి శివుడు, స్నేహ రామిరెడ్డి, రామిడి లక్ష్మమ్మ, రామిడి నేహా రెడ్డిలపై శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతో పాటు 420 చీటింగ్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## రూ.25 లక్షల వరకూ ఆరోగ్యశ్రీ

**(మొదటిపేజి తరువాయి)** వరకూ ఉచిత చికిత్స కార్యక్రమాన్ని చేపట్టాం" అని సీఎం పేర్కొన్నారు. "ఎవరికి ఎలాంటి వైద్యం అవసరమైనా రూ.25 లక్షల వరకూ చికిత్స ఉచితంగా




లభిస్తుందన్న భరోసా ఇవ్వాలి. అత్యంత మానవీయ దృక్పథంతో ప్రభుత్వం ఈ విషయంలో ముందడుగు వేస్తోంది. వైఎస్సార్‌ఆరోగ్య శ్రీ కార్డు ఉందంటే.. ఆ వ్యక్తికి రూ.25 లక్షలు వరకూ వైద్యం ఉచితంగా లభిస్తుంది. ఎవరికి ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలు వచ్చినా సరే వైఎస్సార్ ఆరోగ్యశ్రీ అండగా నిలుస్తుంది" అని సీఎం చెప్పారు. "ఆరోగ్యశ్రీలో చికిత్స చేయించుకున్న వారికి మళ్లీ డాక్టర్ దగ్గరకు వెళ్లి చెకప్ చేయించుకునేందుకు(ఫాలో అప్ కన్సల్టేషన్) రవాణా ఛార్జీల కింద రూ.300 చెల్లించాలి. వైఎస్సార్‌ఆరోగ్య శ్రీ కింద ఉచితంగా వైద్యం పొందడం ఎలా? అన్నదానిపై రూపొందించిన వీడియోను అందరికీ పంపించాలి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పనిచేసే స్పెషలిస్టు డాక్టర్లకు అవసరమైన చోట క్వార్టర్లను నిర్మించాలి. 19నుండి ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యేలు కూడా పాల్గొనాలి. మండలంలో వారానికి నాలుగు గ్రామాల చొప్పున కార్డుల పంపిణీ కార్యక్రమం. ప్రతి ఇంటికీ ఆరోగ్యశ్రీకార్డుల పంపిణీ జరుగుతుంది. జనవరి నెలాఖరు నాటికి పూర్తి కావాలి. దీంతో పాటు వైఎస్సార్‌ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా ఎలా వైద్యం పొందవచ్చన్నదానిపై పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలి" అని సీఎం జగన్ ఆదేశించారు. వైఎస్సార్‌ఆరోగ్యశ్రీ యాప్‌ను ప్రతి ఒక్కరూ డౌన్‌లోడ్ చేసుకునేలా చూడాలి. భావసారూప్యత ఉన్నవారు, ప్రజాప్రతినిధులు, ఉత్సాహవంతులు ఇందులో పాల్గొనవచ్చు. ఫేజ్–2 ఆరోగ్య సురక్ష జనవరి 1 నుంచి ప్రారంభించాలి. ప్రతివారం మండలానికి ఒక గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించాలి. అర్బన్ ప్రాంతాల్లో వారంలో ఒక వార్డులో ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఉండాలి. జిల్లాల్లో సగం మండలాల్లో మంగళవారం, సగం మండలాల్లో శుక్రవారం శిబిరాలను నిర్వహించాలి. ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ రోగులకు అందుతున్న వైద్య సేవలు రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో కూడా అందించాలి. స్క్రీనింగ్, మందులు, చికిత్స తదితర అంశాల్లో కిడ్నీ రోగులకు బాసటగా నిలవాలి. డయాలసిస్ పేషెంట్లు (సీకేడీ) వాడుతున్న మందులు విలేజ్ హెల్త్ క్లినిక్స్‌లో అందుబాటులోకి తీసుకురావాలి" అని సీఎం జగన్ సూచించారు. సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ఎం టి కృష్ణబాబు, ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఆరోగ్యశ్రీ సీఈఓ డీకే బాలాజీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పార్లమెంటులో పొగగొట్టాలు తీసుకువచ్చిన.. ఆ నలుగురు ఎవరు..?

**పార్లమెంటు లోపల, బయట.. భయభ్రాంతులకు గురిచేసిన దుండగులు ఎవరు? కట్టుదిట్టమైన భద్రతా వ్యవస్థ ఉన్నప్పటికీ పొగ గొట్టాలతో సభలోనికి ఎలా వచ్చారనే విషయం మిస్టరీగా మారింది.**

**ఢిల్లీ:** లోక్‌సభలో కొందరు దుండగులు చొరబడి ఎంపీలను భయభ్రాంతులకు గురిచేయడం దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. సభా కార్యకలాపాలు కొనసాగుతున్న సమయంలోనే ఓ వ్యక్తి గ్యాలరీ నుంచి కిందకు దూకుతూ నినాదాలు చేయగా.. మరోవ్యక్తి ఒకరకమైన పొగను వదలడం కలవరం సృష్టించింది. ఇదే సమయంలో పార్లమెంటు బయట మరో ఇద్దరు దుండగులు ఈ తరహాలోనే ఆందోళనలు చేశారు. వీరందర్నీ అదుపులోకి తీసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**ఆ పొగ గొట్టాన్ని లాక్కొని.. బయటపడేశా..!**

లోక్‌సభ లోపల పట్టుబడిన వారు కర్ణాటకకు చెందిన సాగర్ శర్మ, దేవ్‌రాజ్‌లుగా గుర్తించినట్లు తెలుస్తోంది. వీరిద్దరూ మైసూర్‌కు చెందిన వారని ప్రాథమిక దర్యాప్తులో తేలినట్లు సమాచారం. పార్లమెంటు బయట నిరసన చేసిన ఇద్దరు వ్యక్తుల్లో ఒక మహిళ కూడా ఉన్నారు. రంగుల పొగను



వెదజల్లుతూ ఆందోళనకు దిగిన వీరిద్దరినీ ట్రాన్స్‌పోర్టు భవనం ముందు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో పాల్గొన్న మహిళ హరియాణాలోని హిసార్‌కు చెందిన నీలం (42) కాగా, మరో వ్యక్తి మహారాష్ట్ర లాతూర్‌కు చెందిన అమోల్ శిందే (25)గా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు. పార్లమెంటు లోపల, వెలుపల జరిగిన ఈ ఘటనలకు సంబంధించి ఢిల్లీ పోలీసుల ప్రత్యేక విభాగం దర్యాప్తు చేస్తుందని అధికారులు వెల్లడించారు. లోపలికి చొరబడిన ఇద్దరు వ్యక్తులు ఓ ఎంపీ సిఫార్సుతోనే వారిద్దరు లోనికి చేరినట్లు తెలుస్తోంది. అయితే, కట్టుదిట్టమైన భద్రతావ్యవస్థ ఉన్నప్పటికీ వాయువును వెదజల్లే గొట్టాలను లోనికి ఎలా తీసుకెళ్లారనే విషయం మిస్టరీగా మారింది. ఇది కచ్చితంగా భద్రతా వైఫల్యమేనని పలువురు ఎంపీలు అభిప్రాయ పడుతున్నారు.

## హమాస్ దళాల జలసమాధి..

### గాజా సొరంగాల్లోకి సముద్రపు నీరు..

**హమాస్‌ను ఉక్కిరిబిక్కిరి చేసే వ్యూహాన్ని ఇజ్రాయెల్ అమలు చేయడం మొదలు పెట్టింది. గాజాలోని సొరంగాల్లో కృత్రిమ వరదను సృష్టించడం మొదలుపెట్టింది.**

హమాస్ దళాలను గాజా సొరంగాల్లోనే జలసమాధి చేసే వ్యూహాన్ని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ అమలు చేయడం మొదలుపెట్టింది. దీనిలో భాగంగా గాజా మెట్రోగా పిలిచే



హమాస్ సొరంగాల్లోకి సముద్రపు నీటి విడుదలను మొదలుపెట్టింది. ఈ ప్లాన్ తొలి దశలోనే ఉందని అమెరికా వర్గాలు పేర్కొన్నాయి. వీటిల్లో నీరు నింపే ప్రణాళిక పూర్తికావడానికి కొన్ని వారాల సమయం పడుతుందని అంచనావేస్తున్నారు. ఈ దెబ్బకు హమాస్ దళాలు నక్కిన ఛాంబర్లు, బందీలను దాచిన ప్రదేశాలు, ఆయుధాగారాలు పూర్తిగా ధ్వంసమైపోతాయని భావిస్తున్నారు. కాకపోతే గాజాలోకి వచ్చి చేరే సముద్రపు నీరు కారణంగా ఇక్కడి మంచి నీటి వనరులు దెబ్బతింటాయనే ఆందోళనలు ఉన్నాయి. ఇజ్రాయెల్ దళాలు ఈ సొరంగాలను దెబ్బతీయడానికి భారీగా బంకర్ విధ్వంసక బాంబుల వినియోగం, రసాయన ద్రవాల వినియోగం, శునకాలను, రోబోలను, డ్రోన్లను పంపడం వంటి ఆప్షన్లను పరిశీలించాయి. తాజాగా ఐడీఎఫ్ చీఫ్ హెర్జి హల్వీ మాట్లాడుతూ సొరంగాలను నీటితో నింపడం మంచి వ్యూహం అని వ్యాఖ్యానించారు. అంతకు మించి వివరాలు వెల్లడించేందుకు నిరాకరించారు. ఇప్పటికే ఐదు భారీ పంపులను గాజా వద్దకు తరలించినట్లు కథనాలొచ్చాయి. మరోవైపు ఈ వ్యూహంపై అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ స్పందిస్తూ "ఆ సొరంగాల్లో బందీలెవరూ లేరనే వాదనలు ఉన్నాయి. కానీ, నేను దానిని ధ్రువీకరించలేను. ప్రతి పౌరుడి మరణం విషాదకరమే. ఇజ్రాయెల్ మాటలకు చేతలకు పొంతన ఉండాలని కోరుకుంటున్నాను" అని పేర్కొన్నారు. గాజా నుంచి ఈజిప్ట్‌లోకి సొరంగాలు తవ్వడం ఇక్కడి వ్యాపారులకు పరిపాటి. 2015లో గాజాపట్టీ–సినాయ్ ద్వీపకల్పం మధ్య సొరంగాలను ధ్వంసం చేసేందుకు ఈజిప్ట్ సైన్యం మధ్యధరా సముద్రం నీటిని వీటిల్లోకి వదిలింది. గాజా సరిహద్దుల్లోని సుమారు 14 కిలోమీటర్ల మేర భారీ పైపులతో నీటిని పంప్ చేశారు. ఆ తర్వాత ఈ సముద్ర నీటిని చేపల పెంపకానికి వాడారు. ఈ చర్యను అప్పట్లో చాలా పాలస్తీనా గ్రూపులు తీవ్రంగా ఖండించాయి. కానీ, ఆ ప్రాంతంలోని నేల దెబ్బతిందన్న ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ చర్య లక్షల మంది పాలస్తీనా వాసుల జీవితాలపై ప్రతికూల ప్రభావం చూపినట్లు 2016లో ఓ నివేదిక పేర్కొంది. తాము ఇజ్రాయెల్ అభ్యర్థన మేరకే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు ఈజిప్ట్ అధ్యక్షుడు సిసి అప్పట్లో తెలిపారు.

## ఫెడ్ ఎఫెక్ట్.. ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

**దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఫ్లాట్‌గా ముగిశాయి. ఫెడ్ నిర్ణయాల నేపథ్యంలో మదుపరులు అప్రమత్తత పాటించారు.**

**ముంబయి:** గత కొన్ని రోజులుగా వరుస లాభాల్లో దూసుకెళ్లిన సూచీల దూకుడుకు కాస్త బ్రేక్ పడింది. మంగళవారం నాటి ట్రేడింగ్‌లో లాభాల స్వీకరణకు దిగిన మదుపరులు.. వడ్డీ రేట్లపై అమెరికా ఫెడ్ తన నిర్ణయం వెలువరించనున్న నేపథ్యంలో నేడు అప్రమత్తమయ్యారు. దీంతో బుధవారం నాటి ట్రేడింగ్‌లో రోజంతా సూచీలు ఒడుదొడుకులు ఎదుర్కొన్నాయి. ఆఖర్లో స్వల్ప లాభాలతో ముగిశాయి. ఉదయం 69,648





పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 69,100.56 – 69,657.93 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 33.57 పాయింట్ల లాభంతో 69,584.60 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 19.95 పాయింట్ల లాభంతో 20,926.35 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.40గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 73.10 డాలర్లుగా ఉంది. సెన్సెక్స్‌లో ఎన్టీపీసీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎల్‌అండ్‌టీ, సన్‌ఫార్మా, ఎస్‌బీఐ షేర్లు లాభపడగా.. టీసీఎస్, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు నష్టాలు చవిచూశాయి. ఆటో, పవర్, ఫార్మా, క్యాపిటల్ గూడ్స్, రియల్టీ షేర్లు రాణించగా.. ఐటీ షేర్లు స్వల్పంగా నష్టపోయాయి. ఆసియా మార్కెట్లో మిశ్రమంగా ట్రేడవుతుండగా.. యూరప్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభమయ్యాయి. 18 నుంచి సూరజ్ ఎస్టేట్ డెవలపర్స్ IPO: సూరజ్ ఎస్టేట్ డెవలపర్స్ ఐపీఓ డిసెంబర్ 18న ప్రారంభం కానుంది. 20న సబ్‌స్క్రిప్షన్ ముగియనుంది. రూ.400 కోట్లు సమీకరించే ఉద్దేశంతో ఐపీఓకు వస్తున్న ఈ కంపెనీ మొత్తం షేర్లను ఫ్రెష్‌గా జారీ చేయనుంది. ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.340–360గా నిర్ణయించారు. ఈ మొత్తాన్ని రుణ చెల్లింపులు, భూమి కొనుగోళ్లు, కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నారు. బీఎస్‌ఈ, ఎన్ఎస్‌ఈలో ఈ స్టాక్స్ లిస్ట్ కానున్నాయి. 41 షేర్లకు మదుపరులు కనీసం బిడ్లు వేయాల్సి ఉంటుంది.

## లోక్‌సభలో భద్రతా వైఫల్యం..

### దర్యాప్తు బాధ్యత నాదే: స్పీకర్ హామీ

**లోక్‌సభలో చోటుచేసుకున్న భద్రతా వైఫల్య ఘటనపై స్పీకర్ ఓం బిర్లా స్పందించారు. ఘటనపై విచారణ జరుపుతామని ఎంపీలకు హామీ ఇచ్చారు.**

**ఢిల్లీ:** పార్లమెంట్ సమావేశాల వేళ లోక్‌సభలోకి ఇద్దరు దుండగులు దూసుకొచ్చిన ఘటన తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై స్పీకర్ ఓం బిర్లా స్పందించారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపడుతామని, దానికి పూర్తి బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. మధ్యాహ్నం 2 గంటలకు సభ తిరిగి ప్రారంభం కాగానే ఎంపీలు ఈ అంశాన్ని లేవనెత్తారు. భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై చర్చించాలని పట్టుబట్టారు. దీనికి స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ.. "లోక్‌సభ లోపల ఇద్దరు దుండగులు, బయట



మరో ఇద్దర్ని అదుపులోకి తీసుకున్నాం. వారి దగ్గరున్న వస్తువులను స్వాధీనం చేసుకున్నాం. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపడుతాం. ఆ పూర్తి బాధ్యత నాదే. నిందితులు వదిలింది కేవలం సాధారణ పొగే అని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. దాని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అయితే, నిందితులు వదిలిన గ్యాస్ ఏమిటనే దానిపై సమగ్ర విచారణ జరుపుతాం. దీనిపై ఈ సాయంత్రం సమావేశం నిర్వహిస్తాం. సభ్యుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుంటాం" అని వెల్లడించారు. ప్రతికూల పరిస్థితులు ఎదురైనా సరే.. సభ సజావుగా నిర్వహించడం మనందరి బాధ్యత అని స్పీకర్ అన్నారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో లోక్‌సభలో దుండగులు కలకలం సృష్టించిన విషయం తెలిసిందే. సందర్శకులు కూర్చునే గ్యాలరీ నుంచి ఓ వ్యక్తి సభలోకి దూకగా.. మరో వ్యక్తి గ్యాలరీ వద్ద ఒకరకమైన గ్యాస్‌ను వదిలి భయభ్రాంతులకు గురిచేశాడు. అదే సమయంలో పార్లమెంట్ భవనం వెలుపల మరో ఇద్దరు రంగుల పొగలు వదిలారు. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఈ నలుగుర్ని అరెస్టు చేశారు.

సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
RNI APTEL / 2018/76380




# బాదుడు పై భగ్గుమన్న బాజాపా

**హొళగుంద డిసెంబర్ 13 సీమకిరణం:** ఆలూరు నియోజకవర్గంలోని ఆలూరు పట్టణంలోవిద్యుత్ చార్జీల బాదుడు పై బాజాపా భగ్గుమంది. పెంచిన ఛార్జీలకు




వ్యతిరేకంగా ఆలూరులో నిర సన కార్యక్రమం నిర్వహిం చింది. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురందేశ్వరి , జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి నిరంకుశిత పాలనకు నిరసనగా బీజేపి నేతలు ఆందోళన చేపట్టారు. విద్యుత్ చార్జీలు ప్రజలపై విపరీతమైన భారం పడుతున్న కారణంగా ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం ఆలూరులో తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహశీల్దార్కు వినతిపత్రం అందచేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి సావిత్రీ, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటీతో పాటు, కార్యక్రమంలో నియోజకవర్గ కన్వినర్, కో కన్వీనర్ లు వెంకట రాముడు, తెలుగు అంబన్న,జిల్లా కార్యదర్శి కాసమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు సుధా రాణి, మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రామలింగ, నియోజకవర్గంలోని ఐదు మండలాల ఆలూరు, చిప్పగిరి, హొలగూద ,ఆస్పరి,దేవన కొండ అధ్యక్షులు గాదిలింగ, పరంధామయ్య, ప్రసాద్ ,నరసప్ప, రవి ,ప్రధాన కార్యదర్శి కిరణ్ తది తర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ శక్తి గంగా పరమేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**చెన్నే కొత్తపల్లి డిసెంబర్ 13 సీమకిరణం** చెన్నే కొత్తపల్లి మండలం గొల్లవాండ్లపల్లి గ్రామంలో వెలసిన శ్రీ శక్తి గంగా పరమేశ్వరి దేవి అమ్మవారికి మంగళవారం రాత్రి అమావాస్య సందర్భంగా అమ్మవారు నాగేశ్వరి దేవి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి నాగేంద్ర యాదవ్ మాట్లాడుతూ.. కార్తీక మాసం అమావాస్యనాడు శ్రీ శక్తి గంగా పరమేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. పూజా కార్యక్రమం ముగిసిన తర్వాత భక్తి తో భజనలు నిర్వహిస్తామన్నారు.అనంతరం అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దేవాలయం ముందర అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది

### మీచౌంగ్ తుఫానుతో నష్టపోయిన పత్తి రైతులను

# ప్రభుత్వం ఆదుకోవాలి

**న్యూ డెమోక్రసీ డిమాండ్**

**చర్ల డిసెంబర్13 సీమకిరణం:** గత వారం రోజుల కిందట మీ చౌంగ్ తుఫానుతో నష్టపోయిన పత్తి రైతులను ఆదుకోవాలని తడిసిన పత్తిని, దెబ్బతిన్న పత్తిని ప్రభుత్వమే




కొనుగోలు చేయాలని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఏఐకేఎంఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ భాగంగా చర్లలో పత్తి చేను పరిశీలన చేయడం జరిగింది. అత్యంత నష్టపోయో రైతులను వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం మండల నాయకులు సిరిగిరి నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముసలి సతీష్ మాట్లాడుతూ గత వారం రోజుల కిందట భారీ తుఫానుల వల్ల పత్తి చేలు మొత్తం తీవ్రంగా నష్టపోయి అడ్డం పడ్డాయని పత్తి మొత్తం నల్ల పడిపోయిందని దీనితో కొనేవారు లేక రైతులు కన్నీరుగా వినిపిస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల నాయకులు సిరిగిడి నరేష్ కనితి భాను ప్రకాష్ సతీష్ రాజు రాము సింగయ్య ఉంగడు బుర్ర సమ్మక్క సబ్కా నాగలక్ష్మి భద్రమ్మ ఇర్పా సమ్మక్క రవణ అలవాల అలవాల విజయలక్ష్మి కాక సావిత్రి పోడియం రామలక్ష్మి బుర్ర సీతమ్మ ఇరుపదుర్గ తదితరులు పాల్గొన్నారు.

### పార్లమెంటులో అగంతకులు

# కలకలం సృష్టించిన సమాచారం

**ఇది పూర్తిగా భద్రతా వైఫల్యమే..ఎంపీ భరత్**

**రాజమహేంద్రవరం డిసెంబరు 13సీమకిరణం:** అత్యంత భద్రత కల్గిన భారత దేశ పార్లమెంటులో అగంతకులు కలకలం సృష్టించిన సమాచారం వినగానే తీవ్ర దిగ్భ్రాంతికి



గురయ్యానని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సంఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలని డిమాండు చేశారు. అగంతకులు పార్లమెంటులో ప్రవేశించిన సమయంలో తాను అక్కడ లేనని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. పార్లమెంటు సమావేశ హాలులోకి ప్రవేశించాలంటే సాధారణ విషయం కాదని, ఎంపీలకే మూడంచెల తనిఖీ ఉంటుందని..అటువంటిది ముగ్గురు అగంతకులు ఎలా లోపలకు వెళ్ళారనేది ఆశ్చర్యంగా ఉందన్నారు. దాదాపు 22 ఏళ్ళ కిందట పార్లమెంటుపై ఒక ఘటన జరిగినట్టు విన్నానని, అయితే అది పార్లమెంటులో కాకుండా రోడ్డుపై జరిగిందని..బుధవారం నాటి సంఘటన ఏకంగా లోక్‌సభలో ఎలా జరిగిందో అర్థం కావడం లేదన్నారు. షూష్ లో టియర్ గ్యాస్ షెల్స్ పెట్టుకెళ్ళి సభలో విసిరినట్టు టీవీలలో వస్తున్న సమాచారాన్ని బట్టి తెలిసిందని చెప్పారు. లోక్‌సభ విజిటర్స్ గ్యాలరీ నుంచి సభలోకి దూకారంటే ఇది పూర్తిగా భద్రతా వైఫల్యమేనని ఎంపీ భరత్ స్పష్టం చేశారు. ఆ అగంతకులు ఎవరు, ఎక్కడ నుండి వచ్చారు, వీరి వెనుక ఎవరు ఉన్నారు, వీరి లక్ష్యం ఏమిటి తదితర విషయాలపై సమగ్ర దర్యాప్తు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీ భరత్ అన్నారు. భద్రతా సిబ్బంది ఎంత వైఫల్యం చెందారనేది అర్థం అవుతోందని అన్నారు.

## గడ్డివాము దగ్ధం... 20వేల రూపాయల ఆస్తి నష్టం

**హొళగుంద డిసెంబర్ 13 సీమకిరణం:** మండలంలోని హొన్నూరు గ్రామంలో ట్రాక్టర్ నుండి తరలిస్తున్న గడ్డి వాము అగ్నికి ఆహుతి దగ్ధమైనట్లు స్థానికులు పేర్కొన్నారు.



స్థానికులు తెలిపిన వివరాల మేరకు రైతులు బోయ వీరేష్ కుమారస్వామి లకు చెందిన గడ్డి వాము హొన్నూరు నుండి హొళగుందకు తరలిస్తుండగా మార్గ మధ్యంలో విద్యుత్ తీగలు తగిలి ట్రాక్టర్ నుండి తరలిస్తున్న గడ్డివాము అగ్నికి ఆహుతి అయినట్లు, అగ్ని ఆర్పేలోపే మంటలు విపరీతంగా చెలరేగి మొత్తం గడ్డి కాలి బూడిదైందని రైతులు వాపోయారు. చూస్తుండగానే మొత్తం గడ్డి కాలి బూడిదైపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని అయితే ట్రాక్టర్కు గాని ఎవరికి ఎలాంటి హాని జరగలేదని వారు పేర్కొన్నారు.

# ఎకరాకు 50 వేల పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలి

### వరుస కరువులతో జిల్లా ప్రజలు త్రీవ నష్టాన్ని చూశారు రైతులను, కూలీలను ఆదుకోవాలి

### కేంద్ర కరువు బృందానికి ఆంధ్రప్రదేశ్ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల విజ్ఞప్తి

**దేవనకొండ డిసెంబర్ 13సీమకిరణం :** రాష్ట్రంలో కర్నూలు జిల్లా అత్యంత వెనుకబడిన ప్రాంతం వరుసగా కరువులు అతివృష్టి, అనావృష్టితో రైతుల, కూలీల పరిస్థితి చాలా దారుణంగా ఉన్న ప్రాంతం, వేలకు వేలు పెట్టుబడులు పెట్టి కనీసం పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగి రాక ప్రకృతి నిరాదరణకు పాలకుల నిర్లక్ష్యంనికి, దారిద్రాన్ని అనుభవిస్తున్న ప్రాంతం, వరుస కరువులు గురవుతున్న మండలం దేవనకొండ కావున ప్రభుత్వము కరువు బారిన పడి చిక్కి శల్యమైన ఈ ప్రాంత ప్రజలను ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీర శేఖర్ కేంద్ర సహాయక బృందానికి విజ్ఞప్తి చేశారు.కేంద్ర కరువు బృందం జిల్లా పర్యటన నేపథ్యంలో దేవనకొండ మండలంలోని కప్పట్రాళ్ల నెల్లిబండ గ్రామాల మధ్య ఏర్పాటు చేసిన శిబిరం దగ్గర రైతు ,వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు మండలంలో రైతన్న ల స్థితి పైన అదేవిధంగా ప్రజల కూలీల బాధలపైన వివరిస్తూ వినతి పత్రాన్ని ఈ సందర్భంగా వీరశేఖర్, రైతు సంఘం మండల కార్యదర్శి సూరి సిఐటియు మండల కార్యదర్శి అశోక్ లు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గత రెండు సంవత్సరాలుగా తీవ్రమైన కరువు కర్నూలు జిల్లా దేవనకొండ మండలం లో ఉందని ఈ ప్రాంతంలో వేరుశనగ, పత్తి, మిరప, ఆముదము, సజ్జ, కొర్ర,జొన్న, కందులు, మిరప, ఉల్లి వంటి ఆహార పంటలు మరియు వాణిజ్య పంటలు సాగు చేసుకుంటారునీ ఈ సంవత్సరము ఖరీఫ్ సీజన్లో మూడంటే మూడే వానలు కురిసి అత్యంత తక్కువ వర్షపాతం దేవనకొండ మండలంలో నమోదు అయిందని రైతులను ప్రకృతి నట్టేట ముంచిందని గత సంవత్సరం కరువు ఈ సంవత్సరం కరువు వచ్చిందని





సాగు మీద ఆశతో వేరే ప్రత్యమ్నాయం లేక వేలకు వేల పెట్టుబడులు పెట్టి రైతన్న కుదేలు అయ్యాడ దని, అప్పుల పాలవుతున్నారని వ్యవసాయానికి చేసిన అప్పులు తీర్చలేక అప్పుల వాళ్ళకి సమాధానం చెప్పలేక ముఖం చూపించలేక ఆత్మాభిమానంతో ఆత్మహత్య చేసుకున్న ప్రాంతం ఈ ప్రాంతంఆని, ఈ సంవత్సరం కూడా తీవ్రంగా నష్టపోయారని అనేక పంటలు వేసి నష్టపోయిన సంగతి మీ అందరికీ తెలిసిందనని ప్రభుత్వం కరువు మండలంగా కూడా ప్రకటించింది అయితే రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలుగా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం కరువు పరిహారం ఇవ్వాలని మిమ్మల్ని కోరుతున్నామని పేర్కొన్నారు. ఆ విధంగా ఇచ్చినట్లయితే రైతులకు కొంతలో కొంతైనా ఆదుకున్న వాళు అవుతాంని అదేవిధంగా ఉపాధి లేక తీవ్రమైనటువంటి వలసలు ఉన్న ప్రాంతం దేవనకొండ మండలం వెంటనే ఈ ప్రాంతంలో ఉపాధి పనులు కల్పించి వలసల నుండి ఆపాలని సరైన వేతనం పనిచేసిన వెంటనే వేతనం ఇవ్వాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం.ఈ సందర్భంగా పలు డిమాండ్లతో వినతి పత్రాన్ని అందజేశారు,కరువు వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల పరిహారం ఇవ్వాలని,రాబోయే ఖరీఫ్ సీజన్ కు ఎరువులు విత్తనాలు ఉచితంగా రైతు లకు ఇచ్చి చేయూతనివ్వాలని,200 రోజులు పని కల్పించి 600 రూపాయల వేతనం ఇవ్వాలని,బ్యాంకుల్లోని అన్ని రకాల రుణాలను మాఫీ చేయాలి,పశువులకు పశుగ్రాసాన్ని సరఫరా చేయాలని వారు కోరారు వినతి పత్రం ఇచ్చిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మహబూబ్ బాషా ప్రజా సంఘాల నాయకులు పాండు, వీరన్న, రసూల్, వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడి వర్కర్ల న్యాయమైన కోరికలను

# ప్రభుత్వం తీర్చాలి

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 13 సీమకిరణం:** అంగన్వాడి వర్కర్లు చేపట్టిన ధర్నా రెండో రోజుకు చేరుకుంది స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు బత్తలపల్లి ప్రాజెక్టు పరిధిలోని



ముద్దుగుబ్బ తాడిమర్రి బత్తలపల్లి మండలాలకు చెందిన అంగన్వాడీ వర్కర్లు ఆయాలు మినీ వర్కర్లు ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే వేతనాలు పెంచాలని గ్రావిటీ అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మరిన్ని రోజులు ధర్నాలు చేపడతామని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్లు యూనియన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకురాలు దిల్షాదు బత్తలపల్లి ప్రాజెక్టు యూనియన్ నాయకురాలు వాసంతి, రజియా, భారతి, వసంత, రజిత, పుష్పాలత, శివమ్మ, శ్రీదేవి, ఆదెమ్మ, సుగుణ, అంగివాడి వర్క్ అండ్ హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

### యువగళం పాదయాత్రకు తరలివెళ్ళిన

# మండల యువగళం నాయకులు

**తాళ్ళపూడి డిసెంబర్ 13 సీమకిరణం :** తాళ్లపూడి మండల నాయకుల యువగళం పాదయాత్ర 221వరోజు , బుధవారం నాడు పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం



,నక్కపల్లి కృష్ణగోకులం లేఅవుట్ వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర కొనసాగుతున్న సందర్భంలో కొవ్వూరు నియోజకవర్గం నుండి టీడీపీ శ్రేణులు సంఘీభావంగా పాదయత్రకి వెళ్ళటం జరిగింది. మార్గ మధ్యలో అన్నవరం సత్యనారాయణస్వామి ని దర్శించుకుని ఈ నెల 20న విజయనగరం జిల్లా భోగాపురం సమీపంలోని పోలేపల్లిలోనిర్వహిస్తున్న బహిరంగ సభ విజయవంతం కావాలని కోరుకునిఆ బహిరంగా సభని విజయవంతం చెయ్యాలని అల్లూరివిక్రమాదిత్య పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో కాకర్ల సత్యేంద్ర,కూచిపూడి గణేష్ ,మద్దుకూరి శంకర్ , తిగిరిపల్లి కనకరత్నం,చెన్నా సత్యనారాయణ , వల్లేపల్లి సతీష్ ,దండమూడి శేషు ,వల్లభనేని రమేష్ ,కూచిపూడి జగన్, దుగ్గిరాల శ్రీను ,పాల చందు ,పాద్రు కుమార్అనేకమంది కార్యకర్తలు , నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గున్నారు.

# ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కృషి చేయండి

**మైనారిటీల సమస్యలను సజ్జల రామకృష్ణా రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన ఆలూరు వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జాకీర్**

**హొళగుంద డిసెంబర్ 13సీమకిరణం:** రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీల సంక్షేమం పై ప్రత్యేక దృష్టి సారించి, ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి కృషి చేయాలని ఆలూరు నియోజక




వర్గం వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జాకీర్ ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని కోరారు.విజయవాడ లో ఏర్పాటుచేసిన "హర్ దిల్ మే వైఎస్సార్ – హమ్ సబ్ జగన్ కే సాత్" అనే ముస్లిం మైనారిటీల సమావేశంలో పాల్గొని, నియోజకవర్గం లోని వక్ఫ్ బోర్డు ఆస్తులు ఆక్రమణలకు గురికాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా హొలగుంద లోని మసీదుల్లో ఇమామ్ మరియు మౌజన్ లకు గౌరవ వేతనం అందేలా చూడాలని కోరారు.అనంతరం "హర్ దిల్ మే వైఎస్సార్ – హమ్ సబ్ జగన్ కే సాత్" అనే కార్యక్రమం కర్నూల్ జిల్లా వ్యాప్తంగా జోరుగా కొనసాగుతుందని సజ్జల రామకృష్ణ రెడ్డి కర్నూల్ జిల్లా వక్ఫ్ బోర్డ్ కమిటీ సభ్యులకు ప్రశంసా పత్రం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ నియాజ్ అహ్మద్, వైస్ చైర్మన్ రియాజ్, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జాకీర్,మరియు ఆయా నియోజకవర్గాల వక్ఫ్ బోర్డు డైరెక్టర్లు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తలు నిరసన

### సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే బి కే పార్థసారథి

**పెనుకొండ డిసెంబర్ 13 సీమకిరణం** పెనుకొండ నియోజకవర్గ కేంద్రంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడీ కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన




కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జీ బి కే పార్థసారథి,సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా బి కే పార్థసారథి మాట్లాడుతూ అంగ న్వాడీ కార్యకర్తలు 11 డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. జగన్ మోహన్ రెడ్డి,అధికారంలోకి రాక ముందు తెలంగాణ కన్నా అధికంగా వేతనాలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీల సమస్యలు, వేతనాలను ఇంతవరకు పరిష్కరించలేదని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు తమ వేతనం నెలకు రూ. 26,000 చెల్లించాలని, గ్రాట్యూటితో పాటు వారి ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అంగన్వాడీ కార్యకర్తల సమ్మెకు తెలుగుదేశం పార్టీ మద్దతు ఇస్తుందని తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిపక్షాలు అడ్డుకోవడం...

# చాలా బాధాకరమని ... ఎమ్మెల్యే కేతిరెడ్డి

**ధర్మవరం డిసెంబర్ 13 సీమకిరణం** శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిపక్షాలు అడ్డుకోవడం చాలా బాధాకర మని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం నియోజకవర్గం అభివృద్ధిపై చేసినటువంటి పనులను తెలిపేందుకు ర్యాలీని నిర్వహిం చారు. ఎమ్మెల్యే ఇంటి వద్ద నుండి ర్యాలీ పి. ఆర్.టి సర్కిల్లో గల వైయస్సార్ విగ్రహం వరకు వేలాదిమంది వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. తొలుత వైయస్సార్ విగ్రహానికి పూలమేల వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి ఈ ర్యాలీని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి నియోజకవర్గంలోని నాలుగు మండలాలను అభివృద్ధి బాటలో నడిపేందుకు ఎంతో కృషి చేస్తూ ఉంటే, ప్రతిపక్షాలు బురద చల్లడం మానుకోవాలన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పట్టణంలో 108 కోట్లతో నూతనంగా నిర్మించబోయే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పై అందరికీ సమ న్యాయం జరిగే విధంగా తాను కృషి చేయడం జరిగిందని తెలిపారు. గతంలో గాంధీనగర్ రోడ్డు విస్తరణ, పోతుకుంట ఫ్లైఓవర్ బ్రిడ్జ్, ఇళ్ల పట్టాలు, జిల్లేడు బండ రిజర్వాయర్, కూరగాయల మార్కెట్, తాడిమర్రి రోడ్డు విస్తరణ ఇలా ఎన్నో అభివృద్ధి పనులకు తాను కృషి






చేస్తున్నానని తెలిపారు. కొన్ని పార్టీలు పని కల్పించుకొని నాపై కుట్రపల్లి ప్రజలకు అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని తెలిపారు. కుట్ర రాజకీయాలు జరపకుండా అభివృద్ధికి తగిన సలహాలు ప్రతిపక్షాలు ఇచ్చినప్పుడే ధర్మవరం అభివృద్ధికి నోచుకుంటుందని తెలిపారు. ఎవరు ఏమి చెప్పినా.. ఎంత అడ్డుపడినా... నా నియోజకవర్గాన్ని ప్రజల సహాయ సహకారాలతో ప్రభుత్వం యొక్క నిధులతో మరింత అభివృద్ధి చేస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, వైస్ చైర్మన్లు వేముల జయరాం రెడ్డి, శంషాద్ బేగం, మాజీ కౌన్సిలర్ ఉడుముల రామచంద్ర, మాజీ వైస్ చైర్మన్ మాసపల్లి సాయికుమార్, చందామూరి నారాయణరెడ్డి, కాచర్ల అంజి, బాల్ రెడ్డి, సుభాన్ భాష, పట్టణములోని వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు, నియోజకవర్గంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు వేలాదిగా పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేశారు.

సీమకిరణం SEEMAKIRANAM TELUGU DAILY జాతీయ తెలుగు దినపత్రిక RNI APTEL / 2018/76380
గురువారం 14 డిసెంబర్, 2023

# నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు భరత్

### నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు

**కావాలి డిసెంబర్ 13సీమకిరణం** నోరు అదుపులోనే పెట్టుకొని మాట్లాడాలంటూ బిజెపి భరత్ కు కౌంటర్ ఇచ్చారు నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు అనంతరం



ఆయన మాట్లాడుతూ.. మిస్టర్ భరత్ కుమార్ ఏదైనా మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు, మీ స్థాయి ఏంటి నువ్వేంటి గతంలో నువ్వు చేసిన వ్యాపారాలకు మోసపోయిన బాధితులు ఎంతమంది ఉన్నారు నీ మనస్సాక్షికి తెలియదా అంటూ ప్రశ్నించారు. నువ్వు ఈ రోజు జిల్లా స్థాయి నాయకుడు అని చెప్పుకోవడానికి సిగ్గుపడాలి అన్నారు. ప్రజలకు జాతీయ స్థాయి పార్టీ అని చెప్పుకునే నువ్వు ఎందుకు పనికిరాని పవన్ కళ్యాణ్ బూట్లు నాకుతూ అక్కడ టిడిపి దగ్గర ప్యాకేజీ స్టార్ పవన్ కళ్యాణ్ అయితే ఇక్కడ పవన్ కళ్యాణ్ దగ్గర ప్యాకేజి స్టార్ లాగా ఉన్నావు అని మండిపడ్డారు.కావలి నియోజకవర్గం లో రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కి టికెట్ లేదు అని చెప్తున్నావు ప్రతి పార్టీలో రాష్ట్రంలో టికెట్లు కేటాయించేది నువ్వేనా అంటూ ప్రశ్నించారు. మీ బ్రతుకేంటో నువ్వేంటో నీ స్థాయి ఏంటో తెలుసుకో అన్నారు. ప్రతాప్ కుమార్ రెడ్డి గురించి మాట్లాడే స్థాయానిది కాదని ఇప్పటికే రామ్ రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కి టికెట్ కన్ఫర్మ్ సంగతి తెలుసా అని ప్రశ్నించారు. గుర్తుపెట్టుకో హ్యాట్రిక్ ఎమ్మెల్యే కొట్టబోతున్నాడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అని తెలిపారు.ప్రజల అభిమానం లేకుండా పార్టీ పదవుల పొందే మీరు ఎక్కడ ప్రజలు ఓట్లతో గెలిచి ప్రజా ప్రతినిధిగా నిలబడే శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఎక్కడ కావలి నియోజకవర్గంలో బిజెపి గెలవబోతా ఉందని చెప్తున్నావు, మరి నువ్వు నిజంగా మగాడివైతే ప్రతాప్ కుమార్ రెడ్డి మీద పోటీ చేసి గెలువు కల్లబొల్లి మాటలు వద్దు మానుకో అని హెచ్చరించారు. ఎప్పుడో తెలుసు నువ్వు మాటలు మాంత్రికుడివి అని నీ మాటలు కట్టిపెట్టు మా ఎమ్మెల్యే అవినీతిపరుడు అని నువ్వు నిరూపించు అని అన్నారు.అప్పుడు చూద్దాం ఇంకొక మాట నువ్వే నీ నోటితో చెప్పావు ఏం మాట్లాడావో తెలియక చెప్పావో తెలిసి చెప్పావో నాకైతే తెలియదు గానీ ఎమ్మెల్యే మీద అభియోగం చేయడం సబబు కాదన్నారు. అరే దద్దమ్మ అభియోగం అంటే కావాలని నింద మోపడం ఆ విషయం కూడా తెలియకుండా మాట్లాడుతున్నావా నువ్వు ఒక నాయకుడివా నీలాంటి వాడిని కావలి ప్రజలు తరిమి తరిమి కొడతారు. నీలాంటి వాడు మా ఎమ్మెల్యే కి డోంట్ కేర్ మరొకసారి అనవసరంగా మాట్లాడావు అంటే ఖబర్దార్ భరత్ కుమార్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ముగ్గళ్ళలో నాటు సారా స్థావరాలపై ఎస్ఇబి దాడులు

### పూసిన బెల్లం వుట ధ్వంసం నాటు సారా స్వాధీనం ఒక వ్యక్తి అరెస్టు

**తూర్పుగోదావరి/సీతానగరం డిసెంబర్ 13 సీమకిరణం :** ముగ్గళ్ళ గ్రామాలలో వచ్చిన సమాచారం మేరకు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని ఎస్ ఇ బి సీ ఐ



తెలియజేశారు. తదుపరి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కోరుకొండ స్పెషల్ అధికారులు జరిపిన దాడుల్లో 10 మీటర్ల నాటు సారాను వాటిని అమ్ముతున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేయడం జరుగుతుందని నేరానికి పాల్పడిన ముగ్గళ్ళ గ్రామానికి చెందిన గోరుముచ్చు వీరస్వామి (మల్లారం) లను అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని అలాగే సీతానగరం మండలాల్లో ఎవరైనా నాటు సారా బెల్ట్ షాపులు వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ సత్యనారాయణ హెచ్చరించారు. సారా కాసిన అమ్మిన రవాణా చేసిన ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

### బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమంలో

# టీడీపీ, జనసేన శ్రేణులు



**పెద్దవడుగురు డిసెంబర్ 13సీమకిరణం** మండల పరిధిలోని పార్టీ నాయకుల ఆదేశాల మేరకు బుధవారం క్రిష్టిపాడు గ్రామంలో టిడిపి జనసేన నాయకులు ఇంటింటికి తిరిగి భవిష్యత్తు ఎన్నికల్లో టిడిపి జనసేన కూటమి అధికారంలోకి తీసుకురావాలని అధికారంలోకి వస్తే ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారు అనే విషయాలపై క్షుణ్ణంగా ప్రజలకి వివరిస్తూ తిరగడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పెద్దవడుగూరు ఇంచార్జ్ దూదువలి పాల్గొనగా టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

### దళిత మహిళల పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్న

# సోమందేపల్లి మండల దండోరా నాయకులు

**సోమందేపల్లి డిసెంబర్ 13 సీమకిరణం :** సోమందేపల్లి మండల తహశీల్దార్ వారి కార్యాలయములో దళిత మహిళలు అయిన ఉటుకూర్ గంగమ్మ ,భావక్క ,అదిలక్ష్మమ్మ తదితరులు వీరికి సోమందేపల్లి మండల లోని 811-2 సర్వే నెంబర్ లో అప్పటి



ప్రభుత్వం భూమి లేని దళితులకు భూ పంపిణి లో భాగముగా పట్టాదారు పాసు పుస్తకలను అధికారులు పంపిణి చేసినారు,ఈ భూమి పైన సోమందేపల్లి మండలం నడిపల్లి గ్రామా నివాసి అయిన లక్కప్ప గారి బాబు ప్రసాద్ అను వ్యక్తి మహిళతో "మీ భూములు, బోగోస్ పట్టా పాసు పుస్తకాలు అని తొందర్లోనే మీ పట్టాలు రద్దు అవుతాయి ,నేను లోకయుక్త కోర్ట్ కి వెళ్ళినాను మీ భూములు రద్దు కాకుండా ఉండాలి అంటే మీరు ఒక్కకరు లక్ష రూపాయలు ఇవ్వండి" అని దాదాపు 6 నెలల నుండి డిమాండ్ చేయడం జరిగినది .మా భూములు ఎందుకు రద్దు అవుతాయి అని అధికారులను అడగటానికి అని తహశీల్దార్ వారి కార్యాలయమునకు వెళ్ళగా అక్కడే ఉన్న బాబు ప్రసాద్ మాతో " మీకు ఒక్క సెంటు భూమి కూడా దక్కనీయను, నేను కోర్టులో మీ పట్టాలు రద్దు చేపిస్తాను అంటు మాపైన దురుసుగా ప్రవర్తించినాడు ,అప్పుడు మేము మా భూములతో నీకు ఏమి సంబంధం అని గట్టిగ మందలించగా "చెప్పితే వినరు మీరు కూలి చేసుకొని బ్రతికే మాదిగ ముండలారా మీకు ఆస్తులు అవసరమ!అని మాతో కులాం పేరు తో దూషించి,కనీసం మహిళలు అని కూడా చూడకుండా దాడి చేసిన బాబు ప్రసాద్ పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సోమందేపల్లి దండోరా నాయకులు డిమాండ్ చేస్తున్నారు ,దండోరా నాయకులూ సూర్యనారాయణ .కిష్టప్ప ,గంగాధర్, నాగరాజు,ఈశ్వర్ మాట్లాడుతూ "ఈ బాబు ప్రసాద్ అనే వ్యక్తి ఆర్ టి ఐ చట్టం ను అడ్డం పెట్టుకొని మండల స్థాయి అధికారులను ,నాయకులను,అమాయక నిరుపేదలను బెదిరించి , బ్లాక్ మెయిల్ చేస్తూ వేల లక్షల రూపాయలు దోచుకుంటున్నాడు అని తెలిపినారు.

# విద్యుత్ చార్జీల బాదుడుకు నిరసనగా ధర్నా







**మంత్రాలయం డిసెంబర్ 13 సీమకిరణం :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి నిరంకుశిత పాలనలో భాగంగా విద్యుత్ చార్జీలు ప్రజలపై విపరీతమైన భారం పడుతున్న కారణంగా ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం మంత్రాలయంలో రాఘవేంద్ర కూడలిలో ధర్నా నిర్వహించి అక్కడి నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ మాధవరం విష్ణువర్ధన్ రెడ్డి వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళి నాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేష్ నాయుడు , నియోజకవర్గ కోకన్వీనర్ చిన్న ఈరన్న నియోజకవర్గంలోని నాలుగు మండలాల మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డంపు యార్డును తొలగిస్తున్న మహానంది సర్పంచ్ చలంచలం శిరీష



**మహానంది డిసెంబర్ 13 సీమకిరణం** మహానంది గ్రామంలో సచివాలయం పక్కన పెద్ద కాలువ లో ఉన్న చెత్తను జెసిబి తో తొలగిస్తున్న మహానంది సర్పంచ్ చలంచలం శిరీష మహానంది గ్రామంలో సైడ్ కాలువలు పెద్ద కాలువలు నిండి ఉన్న చెత్తాచెదారాన్ని తొలగిస్తామని చలం చలం శిరీష అన్నారు అలాగే దేవస్థానం కాలనీ పార్వతీపురం కాలనీ సైడ్ కాలువలు శుభ్రం చేయిస్తామని చలం చలం శిరీష పేర్కొన్నారు.

# 16న కావలిలో జగన్నాథ రథయాత్ర



**కావలి డిసెంబర్ 13 సీమకిరణం :** కావలి పట్టణంలో ఈనెలలో 16వ తేదీన 8వ జగన్నాథ రథయాత్ర (శ్రీశ్రీ గౌరనీతాయ్ రథయాత్ర) నిర్వహిస్తున్నట్లు నెల్లూరు ఇస్కాన్ అధ్యక్షులు: డా సుఖదేవ స్వామి తెలిపారు. బుధవారం యాత్రకు సంబం ధించిన ట్రైల్ రన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని కోరారు. ఈ ట్రైల్ రన్ బృందావనం కాలనీ నుండి పట్టణము లో నలు వీధుల్లో తిరిగిం ది, కార్యక్రమంలో వైద్యులు కూరపాటి మాధవరెడ్డి, ఆర్యవైశ్య ప్రముఖులు నల్లూరు రవి కుమార్, రొయ్యల మేత వ్యాపారి రమేష్ రెడ్డి, మక్కిన వెంకట సుబ్బయ్య,గోపికృష్ణ, మాలకొండ రెడ్డి,పాదర్తి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్లు వెంటనే నెరవేర్చాలి

### సీఐటీయు జిల్లా అధ్యక్షులు సత్తిరాజు

**పెదపూడి డిసెంబర్13 సీమకిరణం:** పెదపూడి మండల కార్యాలయం ఎదురుగా మండల అంగన్వాడీ కేంద్రాలా అధ్యక్షులు,సీఐటీయూ మండల కన్వీనర్, కాకినాడ జిల్లా ఆఫీస్ బేరర్ ఎం





రాజేశ్వరి అంగన్వాడీ కార్యకర్తల సమస్యలపై పోరాటం చేస్తున్న విషయం విధితమే అయితే ఈరోజు రెండవ రోజు కావడంతో ఈ కార్యాక్రమానికి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కె. సత్తిరాజు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీలు మర్చిపోయి,మనిషి బ్రతకడానికి కనీస అవసరాలను తీర్చలేని దుస్థితిలో ప్రభుత్వం వ్యవయహరిస్తుందని ఆయన పేర్కొన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను, ప్రభుత్వం స్పందించి, డిమాండ్లు అమలు చేసే వరకు సీఐటీయు వారి తరపున పోరాడతామని అయన పేర్కొన్నారు.అనంతరం రాజేశ్వరి మాట్లాడుతూ మండల అంగన్వాడీ కార్యాకర్తల ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తల విషయంలో పట్టించుకోక పోవడంతో, తమ డిమాండ్ల సాధనకై సమ్మెను నిర్వహిస్తున్నామని,తమ డిమాండ్ల సాధనకు ప్రాణాలు అర్పించాడానికైనా సిద్ధంగా ఉన్నామని,ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం స్పందించాలని ఆమె పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం పేదరికం, పోసకాహరా లోపం, ఆహార లోపం లేకుండా, మెరుగైన ఆహారం అందించే దిశలో బడ్జెట్ కేటాయిస్తునప్పటికి, రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలు గత 48 సంవత్సరాలనుండి గర్భిణీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు కనీస సౌకర్యాలు కల్పించకుండా, సేవలందిస్తున్న అంగన్వాడిలను అర్థం చేసుకోకుండా, పనిభారం పెంచి, రకరకాల యాప్లను తీసుకువచ్చి, సరిపోయే నిధులు ప్రభుత్వం మంజూరు చేయకుండా మమ్మల్ని బలి పశువుగా వాడుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. సుప్రీంకోర్టు అంగన్వాడీ వర్కర్ల కోసం ఇచ్చిన తీర్పు కచ్చితంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని అంగన్వాడీ సిబ్బంది తరపున ఆమె డిమాండ్ చేశారు.అనంతరం కె. సత్తిరాజు ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లి, ఎమ్మార్వో సుభాష్ కు అంగన్వాడీ కార్యకర్తల డిమాండ్ల పరిష్కారానికి కృషి చేయాలని వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్, కాకినాడ జిల్లా ఆఫీస్ బేరర్ ఎం. రాజేశ్వరి, సెక్టార్ లీడర్స్ వి. భారతి, ఏ. కనకదుర్గ, జి. సత్యవతి, బి.బాందవి, జి. లలిత, తిబిరిశెట్టి చిన్నవేణు, శ్యామల, మండల అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**పుట్టపర్తి డిసెంబర్ 12 సీమకిరణం:** జిల్లా కేంద్రమైన తపాలా ఉద్యోగులకు ఎనిమిది గంటల పనిదినాల విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం నిరవధిక సమ్మె



చేపట్టారు . ఈ సందర్భంగా వారు నిరసన తెలిపి. మాట్లాడుతూ ఉద్యోగులకు గ్రూపు బీమా, గ్రాట్యుటీ బీమాను రూ.ఐదు లక్షలకు పెంచాలన్నారు. సీనియర్ జీడీఎస్ ఉద్యోగులకు 12, 24, 36 సంవత్సరాల సర్వీసుకు అదనపు ఇంక్రిమెంట్లు ఇస్తూ ఆర్థిక ఉన్నతి కల్పించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి లీడర్స్, చేపట్టిన, సమస్యలు ఉద్యోగులు, చేపట్టిన సమ్మెలో ఉద్యోగులు డి .గోవిందప్ప,పి. మొదిన్ సాబ్, అల్లబకష్, జనార్ధన్, నాగరాజు, రెడ్డెప్పా, మౌలాలి, దస్తగిరి సాబ్ , సర్ఫుద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయ కళాశాలలో ఆంగ్లంలో అవసరమైన

# నాలుగు నైపుణ్యాలు శిక్షణ

**మహానంది డిసెంబర్ 13 సీమకిరణం :** మహానంది లో వ్యవసాయ కళాశాల లో బుధవారం రోజునవిద్యార్థులకు ఆంగ్లంలో అవసరమైన నాలుగు నైపుణ్యాలు లో పై నాలుగు రోజుల







శిక్షణ కార్యక్రమం ప్రారంభ మైనది.జాతీయ వ్యవ సాయ ఉన్నత విద్య పథకం కింద సంస్థాగత అభివృద్ధి పథకం (ఐడీపీ)లో సాత్వక్ ఐ.టి.సొల్యూషన్స్, హైదరాబాద్ వారు శిక్షణ ఇస్తున్నారు.ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డా.కె.ఎస్.ఎస్. నాయక్ మాటలాడుతూ ఎన్నో వ్యయ ప్రయాసలు ఓర్చి విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న ఈ అవకాసం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఐడీపీ మెంబర్ రాహుల్ మాట్లాడుతూ ఈ ఇంగ్లీష్ లో ప్రభావంతంగా ఆలకించడం రాయడం, పఠనం, మాట్లాడడం అంశాలలో శిక్షణ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమం లో శిక్షకుడు దిలీబన్ మైఖేల్ తో పాటు ప్రొఫెసర్లు ఎల్.విజయభాస్కర్, ESV నారాయణ రావు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

### భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో

# మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు

**యాడికి డిసెంబర్ 13 సీమకిరణం** మండల పరిధి లోని కత్తి మానుపల్లి గ్రామంలో బుధవారము తెదేపా మండల కన్వీనర్ రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో బాబు షూరిటీ



భవిష్యత్తు గ్యారెంటీ కార్య క్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ తేదేపా మినీ మేనిఫెస్టో కరపత్రాలు పం పిణీ చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి గ్రామ ప్రజలకు వచ్చే ఎన్నికలలో టిడిపి ని గెలిపించాలని చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుందామని గ్రామ ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, బీసీ అధికార ప్రతినిధి మధు రాజు,విజయ్, తాంద్ర విక్రమ్, ఆది, దివాకర్ రెడ్డి, నరసింహా చౌదరి, రఘు రాముడు, హనుమంతు రెడ్డి, రామకృష్ణ,నీలకంఠారెడ్డి, బాలు, వెంకటేష్, ఖాదర్ వలీ, తదితరులు పాల్గొన్నారు.

### రఘుదేవపురం గ్రామంలో "జనం కోసం

# జనసేన మూడవ రోజుకు చేరుకున్న మహాపాదయాత్ర

### దళితవాడ లో రేపరేపలాడిన జనసేన పార్టీ జండా...రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగుతున్న మహా పాదయాత్ర

**తూర్పుగోదావరి/రఘుదేవపురం డిసెంబర్ 13 సీమకిరణం:** మూడవ రోజు మహాపాదయాత్రలో పాల్గొన్న జనసేన పార్టీ







నా సేన కోసం నా వంతు కో - ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి వారి కుమార్తె వందనాంబిక బత్తుల కుటుంబానికి బ్రహ్మరథం పడుతున్న గ్రామ ప్రజలు అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థ పై దృష్టి పెట్టని ప్రభుత్వ యంత్రాంగంపై దళితవాడలో మూడవ రోజుకు చేరుకున్న జనం కోసం జనసేన మహాపాదయాత్రలో భాగంగా గ్రామంలో ప్రతీ ఇంటికీ తిరుగుతూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ జనసేన పార్టీ సిద్ధాంతాలను వివరిస్తూ జనసేన పార్టీ కరపత్రం, బ్యాడ్జ్, కీ చైన్ అందిస్తూ జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఈ ప్రభుత్వం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులు, కష్టాలను చెప్పుకుంటూ వారి సమస్యలను విన్నవించుకున్నారని ముఖ్యంగా ఈ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ చాలా దారుణంగా ఉందని మురుగు నీరు వెళ్ళడానికి దారి లేక ఎక్కడికక్కడ నిలిచిపోవడం వలన వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని దీనిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని పరిష్కారం చూపించాలని డిమాండ్ చేసారు.ఈ పాదయాత్ర లో జనసేన సీనియర్ నాయకులు, మండల నాయకులు, జనసైనికులు, వీరమహిళలు భారీగా పాల్గొన్నారు.

# రైతుల సమస్యలను త్వరగా పరిష్కరించాలి

పత్తికొండ ఆర్డీఓ రామలక్ష్మి







**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 13 సీమకిరణం :**

రైతుల సమస్యలను త్వరగా పరిష్కరించడం కోసం కృషి చేయాలని మండల అధికారులకు ఆర్డిఓ రామలక్ష్మి సూచనలు చేశారు.బుధవారం ఆమె మండల పరిధిలోని నంచార్ల గ్రామంలో రైల్వే లైన్ కోసం భూములు కోల్పోయిన 9 మంది రైతులకు చిప్పగిరి తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల రెవెన్యూ పరిధిలోని సమస్యలను రైతులకు పలు మార్లు కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా, ఎటువంటి ఇబ్బంది కలగకుండా, సామరస్యంగా పరిష్కారాన్ని చూపాలని సూచన చేశారు. అదేవిధంగా ఎటువంటి తప్పులు లేకుండా ఓటరు జాబితాను పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ బాబు, సీనియర్ అసిస్టెంట్ మధుస్వామి, రెవెన్యూ కార్యదర్శిలు మల్లికార్జున, తిమ్మప్ప, రంగన్న, ఈరన్న, కిష్టప్ప, పెద్దన్న, చంద్ర నాయక్ మరియు వీఆర్ఏలు రైతులు పాల్గొన్నారు.

# ఉత్సవం...ఉత్సాహం

## శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో ఘనంగా ఎత్నిక్ డే

**గుంతకల్లు డిసెంబర్ 13 సీమకిరణం :** శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాలలో బుధవారం ఎత్నిక్ డే( సాంప్రదాయ, జాతి దినోత్సవం )ఘనంగా ఉత్సాహంగా సాగింది.



ఎత్నిక్ డేని పురస్కరించుకొని అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది సంప్రదాయాలకు అనుగుణంగా కొత్త వేషధారణలతో కళాశాలకు విచ్చేశారు. విద్యా విద్యార్థునులు సాంప్రదాయ లంగా, ఓణీలు, విద్యా ర్థులు పంచుకట్టుతో పాటు. షేర్వానీలు ,ఘూగ్రాలు ,చీరలు, కుర్తా- దోతి , మరియు ఇతర సాంప్రదాయ దుస్తులను ధరించి విద్యార్థులు కళాశాల ఆవరణలో విహరించారు. విద్యార్థులు తమ రంగుల వేషధారణలను ప్రదర్శించారు. ఈ ఎత్నిక్ డే కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ పి. గోపాల్ ముఖ్యఅతిథిగా, కళాశాల ఎగ్జిక్యూటివ్ మెంబర్ మధుమోహన్ గౌరవ అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువతరానికి వారి స్వంత సంస్కృతి పట్ల ప్రేమ, గౌరవాన్ని పెంపొందించుటకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. కళలు, సాంప్రదాయాలకు నిలయమైన భారత జాతి గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రస్తుత సమాజ పరిస్థితుల్లో ఇలాంటి ఉత్సవాల అవసరం ఎంతో ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వలన విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి వీలు కలుగుతుందన్నారు. మన సంస్కృతిని ,ఇతరుల సంస్కృతిని గౌరవించడం, తెలుసుకోవడం తప్పనిసరి అన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఉత్సాహంగా, అత్యంత సుందరంగా సాంప్రదాయ బద్ధంగా ఈ కార్యక్రమాన్ని కళాశాల ఆవరణంలో జరుపుకున్నారు. వివిధ రాష్ట్రాలకు చెందిన వారి ఆచారాలకు సంబంధించిన వేషాలు తో విద్యార్థులు అలరించారు. కళాశాల క్యాంపస్ మొత్తం వివిధ రంగులతో పండగ వాతావరణంతో నిండిపోయింది. ఈ సందర్భంగా నిర్వహించిన ఫ్యాషన్ షో ఆకట్టుకుంది. విద్యార్థులు నిర్వహించిన ఎత్నిక్ వాక్ ,టాలెంట్ షో, రాంప్ వాక్, డీజే స్టెప్పులు, ఫ్యాషన్ షో పోటీలు, డాన్స్, మ్యూజికల్ డాన్స్, టాలెంట్ రౌండ్ షో, కోలాటం, దాండియా , కేరళ నృత్యాలు వంటి ఉత్తేజ్ కరమైన కార్యక్రమాలతో అబ్బుర పరిచారు. రంగోలి, మెహందీ, డాన్స్, సింగింగ్ , ర్యాంప్ వాక్ వంటి వాటిలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో రంగవల్లులు (ముగ్గులు) వేసి తీర్చిదిద్ది, అందులో గొబ్బెమ్మలు పెట్టి ,భోగిమంటలు వేశారు. కళాశాల ఆవరణం అంబరాన్ని అంటిన సంబరాలతో సంక్రాంతి ఉత్సాహాన్ని , ఉత్సవాన్ని నింపింది . ప్రిన్సిపల్ పి. గోపాల్ మరియు విద్యార్థులు, అధ్యాపకులు ఉట్టిని కొట్టి విద్యార్థులను ఉత్సాహపరిచారు. ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏ.ఓ డాక్టర్ చంద్రశేఖర్ ,ప్రజా సంబంధాల అధికారి బసెట్టి క్రిష్ణయ్య, అధ్యాపకులు డాక్టర్ పి గోపి, శ్రావణి ,డాక్టర్ సుభాషిని,సూపరిండెంట్ రఘు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశానికి మండలాధికారులు నివేదికలతో

# తప్పక హాజరు కావాలి

### చిప్పగిరి మండలం ఎంపీపీ జూటూరు హేమలత మారయ్య



**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 13 సీమకిరణం :** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం మండల కేంద్రమైన చిప్పగిరిలో నేడు సర్వసభ్య సమావేశం నిర్వహించినట్లు ఎంపీపీ జూటూరు హేమలత మారయ్య తెలిపారు.ఈ సమావేశానికి చిప్పగిరి మండల అధికా రులు తమ శాఖకు సంబంధించిన పూర్తి నివేదికలను తీసుకొని, హాజరుకావాలన్నారు. సర్వసభ్య సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు మరియు ప్రజా ప్రతినిధులు హాజరవ్వాలని కోరారు.

## శ్రీసత్యసాయి జిల్లాలో భారీగా గంజాయి పట్టివేత

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 13 సీమకిరణం:** శ్రీసత్యసాయి జిల్లాలో భారీగా గంజాయి పట్టుబడినట్టు పోలీసులు తెలిపారు. బుధవారం కొడికొండ చెక్‌పోస్టు వద్ద కంటైనర్‌లో



తరలిస్తున్న గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. కంటైనర్ గంజాయి తో హైదరాబాద్ నుంచి బెంగు ళూరుకు వెళుతున్నట్లు గుర్తించారు. గంజాయి తరలిస్తున్న కంటైనర్‌ను వీడియోలు తీయకుండా పోలీసులు అడ్డుకుంటు న్నారు. గంజాయి తరలింపుకు సంబంధించిన వివరాలను కూడా పోలీసులు వెల్లడించక పోగా, ఉన్నతాధికారులే వివరాలు వెల్లడిస్తారని చెబుతున్నారు.కంటైనర్ సమీపంలోకి మీడియా వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## విద్యార్థులలో దాగివున్న కళను...

# వెలికి తీసే ప్రయత్నం సైన్స్ ఫెయిర్

**హొళగుంద డిసెంబర్ 13 సీమకిరణం:** మాధ్యమిక స్థాయి విద్యార్థులలో విద్యా నైపుణ్యాలను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఓ ఆయుధంగా ఉపయోగపడుతుందని మండల విద్యాధికారి 1 సత్యనారాయణ మరియు ఎంఈఓ 2 జగన్నాథంలు తెలిపారు.



ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్స్ ఫెయిర్ లో ముఖ్య అతిథులుగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డేవిడ్ మరియు ఎల్లార్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివశంకర్ రెడ్డి, మరియు ప్రధానోపాధ్యాయుడు నజీర్ అహ్మద్ లో పాల్గొన్నారు. ముందుగా ఈ సైన్స్ ఫెయిర్ నూ పిసికమిటీ చైర్మన్ సిద్దయ్య రిబ్బను కట్ చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ మ్యాథమెటిక్స్ మోడల్స్ తయారు చేసిన వస్తువులను తిలకించారు. విద్యార్థులు తయారుచేసిన సైన్సు మ్యాథమెటిక్స్ మోడల్స్ విశేషంగా ఆకట్టుకున్నాయి. అదేవిధంగా గ్రూపు విభాగంలో ఆ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రవల్లిక పూజా తయారు చేసిన మోడళ్లు వ్యక్తిగత విభాగంలో జి అనూష తయారు చేసిన మోడల్స్ మరియు టీచర్ విభాగంలో కేజీబీవీ టీచర్ కే మాధురి తయారు చేసిన మోడళు జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎంపికయ్యాయి. గ్రామంలోని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సైన్స్ వేర్ ను సందర్శించారు అలాగే ఈ సైన్స్ ఫెయిర్ ద్వారా విద్యార్థులు తమలో ఉన్న నైపుణ్యాన్ని బహిర్గతం చేయటం కోసం ఎంతో దోహదపడతాయని పలువురు వక్తలు అభివర్ణించారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మంగయ్య చంద్రశేఖర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కర్ణాటక మద్యం పట్టివేత...

### రిమాండ్ కు తరలింపు

**తుగ్గలి డిసెంబర్13 సీమకిరణం :** మండలం పరిధిలోని పెండెకల్లు రైల్వే స్టేషన్ బ్రిడ్జి దగ్గర కర్ణాటక నుండి 80 ఒరిజినల్ ఛాయిస్ విస్కీ 90 ఎమ్ఎల్ బాటిలను మంగళవారం అక్రమంగా తరలిస్తున్న మారెళ్ల వెంకటేశ్వర్లు ను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు పంపినట్లు తుగ్గలి ఎస్సై మల్లికార్జున బుధవారం సాయంత్రం విలేకరులకు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబడిన సమాచారం మేరకు ఉదయము పెండెకల్లు రైల్వే స్టేషన్ బ్రిడ్జి దగ్గర మరెళ్లకు చెందిన వెంకటేశ్వర్లు దగ్గర ఉన్న సుమారు 80 కర్ణాటక రాష్ట్రానికి చెందిన విస్కీ బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.తుగ్గలి పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలలో అక్రమంగా మద్యం అమ్మితే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఇప్పటికీ అక్రమంగా మద్యం అమ్మే వారిపై కేసులు కూడా నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.గ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్ముతున్న వారిపై సమాచారం ఇస్తే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.

## సచివాలయ పరిధిలో ఆంధ్రప్రదేశ్కు

# జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమం



**కావలి డిసెంబర్ 13 సీమకిరణం :** ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే ఇంటింటి ప్రచారం ప్రోగ్రాం బుధవారం అల్లూరు నగర పంచాయతీ పరిధిలో సచివాలయం 2 నందు ఘనంగా నిర్వహించడం జరిగింది.సీనియర్ నాయకులు సచివాలయ కన్వీనర్ చెంతాటి కరుణాకర్ ,దర్శి గుంట కోటయ్య నాయకులు కార్యకర్తలు గృహసారథులు వాలంటీర్లు పాల్గొని మన ప్రభుత్వము చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు గురించి వివరించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి వాళ్ళు మాట్లాడుతూ మరలా మనం జగన్మోహన్ రెడ్డి ని సీఎం చేసుకోవాలని అలాగే మన శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు.. అలాగే జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి చేరువ చేశాయని ఇంకనూ ఎవరికైనా అందని యెడల వారిని కూడా గుర్తించి సంక్షేమ పథకాలు అందించే ప్రయత్నం చేస్తామని వారు తెలిపారు. ఇంతటి మంచి విజయాలను తో పాటు సంక్షేమ పథకాలు అందిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయం 2 నాయకులు కన్వీనర్లు బృహసారథులు సచివాలయ సిబ్బంది వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషనులను పరిశీలించిన తాసిల్దార్, ఎస్ఐ. నాగేంద్రప్రసాద్





**మహానంది డిసెంబర్ 13 సీమకిరణం :** రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న పోలింగ్ స్టేషన్లను తాసిల్దార్ జనార్ధన్ శెట్టి మరియు ఎస్ఐ నాగేంద్రప్రసాద్ బుధవారం పరిశీలించారు.ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల్లో వసతులను పరిశీలించి కొన్ని సూచనలు చేశారు.ప్రతి పోలింగ్ స్టేషన్ కు విధిగా పోలింగ్ స్టేషన్ నెంబరు గోడపై రాయడంతో పాటు విద్యుత్తు మరియు ఇతర మౌలిక సదుపాయాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి నివేదిక అందజేయ నున్నట్లు తాసిల్దార్ జనార్ధన్ శెట్టి పేర్కొన్నారు. వారి వెంట ఏఎస్ఐ రామకృష్ణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మాదిగల 30ఏళ్ల సుదీర్ఘ న్యాయపోరాటానికి

# త్వరలోనే విజయం

### ఢిల్లీకి తరలివెళ్లిన దండోరా,ఎమ్మార్పీఎస్ నాయకులు

### 2024 జనవరి 17న రాజ్యాంగ ధర్మాసనమైన లార్జర్ బెంచ్ తీర్పు

**పుట్టపర్తి డిసెంబర్ 13 సీమకిరణం :** సుప్రీం కోర్టులోని ఒకే ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ అంశం పై 2024 జనవరి 17న లార్జర్ బెంచ్ కు తీర్పుల విషయాన్ని పరిశీలనకు రానున్న



నేపథ్యంలో తగిన పేపర్లు సబ్మిట్ చేయడానికి దండోరా,ఎమ్మార్పీఎస్ నాయకులు ఢిల్లీకి తరలివెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.జె.ప్రకాష్ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టులోని ఒకే ధర్మాసనం రెండు విధాల తీర్పులను వెలవరించడం న్యాయపరమైన సందేహాలకు అవకాశం కల్పించరాదని భావించిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనమైన లార్జర్ బెంచ్ కు పంపడం జరిగిందన్నారు.కావున ఈ తీర్పు జనవరి 17 తేదీ పరిశీలించనున్నట్లు తెలిపారు.త్వరలోనే మాదిగల 30 ఏళ్ల న్యాయపోరాటం,కల నెరవేరనున్నట్లు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దండోరా ఎంఆర్పిఎస్ ,రాయలసీమ జిల్లాల అధ్యక్షుడు చిప్పగిరి లక్ష్మీనారాయణ, అధికార ప్రతినిధి అక్కులప్ప , రాయలసీమ జిల్లాల యువసేన అధ్యక్షుడు గండికోట లక్ష్మణ్ , శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు గంగాద్రి, జిల్లా అధికార ప్రతినిధి గోలాపురం గంగాద్రి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లీగల్ సెల్ అధ్యక్షులు కత్తి చలంరాజు, గిరిధర్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్బయ్య, రాష్ట్ర లా వ్యవహారాల అధికార ప్రతినిధి బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలోనే ప్రధాన కూడళ్లలో స్పీడ్ బ్రేకర్లు

# ఏర్పాటు చేయండి

### ఆర్ అండ్ బి డిఈఈ నాగరాజుకు వినతిపత్రం : ఆర్ఏవీఎఫ్

**ఎమ్మిగనూర్ ,శివ సీమకిరణం:** ఎమ్మిగనూరు పట్టణంలోనే ప్రధాన రహదారుల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి




డిఈఈ నాగరాజుకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు ఖాజా కృష్ణ మాట్లాడుతూ పట్టణంలోనే ఆదోని బైపాస్ రోడ్ లో లక్ష్మణ్ టాకీస్ మరియు రావుస్ డిగ్రీ కాలేజ్ అలాగే అన్నమయ్య సర్కిల్ ఎంజి పెట్రోల్ బంక్ తదితర ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వారు కోరారు ముఖ్యంగా నిత్యం విద్యార్థులు ఉదయం స్కూళ్లకు వెళ్లే సమయంలో స్పీడ్ బ్రేకర్లు లేక ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు అలాగే వాహనదారులు కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని వారు తెలిపారు ఏదైనా అనుకోని ప్రమాదం జరగకముందే స్పందించి పట్టణంలోనే ప్రధాన కోడళ్ళలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు

# తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

### కేంద్ర కరువు పరిశీలన బృందాన్ని అడ్డుకున్న రైతులు...ప్రభుత్వానికి నివేదిక పంపుతాము కరువు బృందం







**తుగ్గలి డిసెంబర్13 సీమకిరణం** తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరుతూ బుధవారం కేంద్ర కరువు పరిశీలన బృందాన్ని జొన్నగిరి గ్రామం వద్ద తుగ్గలి మండల రైతులు అడ్డుకున్నారు.జిల్లా వ్యాప్తంగా తుగ్గలి,కర్నూలు అర్బన్ మండలాల మినహా మిగిలిన అన్ని మండలాలను ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించడం జరిగింది.దీంతో కేంద్ర కరువు పరిశీలన బృందం అనంతపురం జిల్లా నుండి కర్నూలు జిల్లాలో కరువు పరిస్థితులను పరిశీలించేందుకు జొన్నగిరి మీదుగా కర్నూలు జిల్లాలోకి ప్రవేశించింది.ఈ సందర్భంగా సిపిఐ, టిడిపి, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో రైతులు కేంద్ర కరువు పరిశీలన బృందంను అడ్డుకున్నారు. తుగ్గలి మండలంలో వర్షాలు సక్రమంగా కురువకపోవడంతో పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని, పంటల సాగు కోసం రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రాలేదని తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని రైతులు కేంద్ర కరువు పరిశీలన బృందానికి తమ నిరసనను తెలియజేశారు. అనంతరం రైతులు కేంద్ర కరువు పరిశీలన బృందం అధికారి అనురాధకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు నబి రసూల్,సుల్తాన్, రోల్లపాడు వెంకటేష్,టిడిపి నాయకులు మనోహర్ చౌదరి, వెంకటపతి,తిరుపాల్ నాయుడు,రాతన ఈరమ్మ, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి క్రాంతి నాయుడు లు మాట్లాడుతూ మండలంలో దుర్భరమైన కరువు పరిస్థితి ఏర్పడినప్పటికీ ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడంలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికే చాలా మంది రైతులు మండలంలో అప్పుల బాధ భరించలేక ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని వారు గుర్తు చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి తుగ్గలి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలని కోరారు.లేకపోతే అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు తాళాలు వేసి,రోడ్లను దిగ్బంధం చేస్తామని వారు తెలిపారు.ఈ సందర్భంగా తుగ్గలి,జొన్నగిరి, మద్దికేర ఎస్ఐలు మల్లికార్జున, రామాంజనేయులు,రియాజ్ భాషా తదితరులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తును నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేష్, జొన్నగిరి సర్పంచ్ ఓబులేష్,కాంగ్రెస్ సిపిఐ, సిపిఎం, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీమకిరణం
RNI APTEL / 2018/76380
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక




# పేదల జీవితాల్లో ఆనందాల వెలుగులు

## పచ్చ మీడియా పచ్చ రాతలకు స్వస్తి పలకండి...సంక్షేమ పథకాలు బుక్లెట్లో అందజేస్తున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి

**కావలి డిసెంబర్ 13 సీమకిరణం :** నవరత్నాల పథకాల ద్వారా పేదల జీవితాల్లో ఆనందాన్ని నింపేందుకు సీఎం







జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అన్నారు. కావలి నియోజకవర్గ పరిధిలోని 19వ వార్డు తుఫాన్ నగర లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం చేపట్టారు. 19వ వార్డుకి విచ్చేసిన కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి వార్డు ఇంచార్జ్ నెల్లూరు జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీ పండిట్ కామరాజు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించి బుక్ లేట్ ను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వల్ల ఇంటింటికి గర్వంగా తిరుగుతున్నామని తెలిపారు. ఏ గడపకు వెళ్లిన ప్రజల చిరునవ్వుతో తమను ఆశీర్వదిస్తున్నారన్నారు. అందరికీ మంచి చేస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డిని 2024 ఎన్నికల్లో మరోసారి సీఎం గా గెలిపించాలని కోరారు. గత టిడిపి ప్రభుత్వంలో పేదలకు సెంటు స్థలం ఇవ్వలేదని ప్రస్తుత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో 33 లక్షలకు పైగా ఇళ్ల స్థలాల్లో అందజేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రిగా దక్కుతుందని తెలిపారు. అలాగే మహిళమ్మ తల్లులకు పెద్దపీట వేశారని చెప్పారు. విద్యార్థులు బాగా చదువుకునేందుకు అమ్మఒడి చేయూత లాంటి పథకాలతో వారి జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. ఆలాగే ప్రజలు ఆదరించి మరొక అవకాశం ఇస్తే మరింత సంక్షేమం చేసి చూపిస్తామని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కేటి రెడ్డి శివకుమార్ రెడ్డి, పట్టణ ఫ్లోర్ లీడర్ కనుమల్లపూడి వెంకటనారాయణ, వైఎస్ఆర్సిపి నాయకులు కనపర్తి రాజశేఖర్ అబ్దుల్లా బంధం ప్రసన్నాంజనేయులు వైయస్ దాస్, పఠాన్ ఆరిఫ్ , ఏడుకొండలు, శశిధర్, అరిఫ్ గాలంకి శ్రీను ,సచివాలయ కన్వీనర్ సుమలత, వాలంటీర్లు మెప్మా అధికారులు సచివాలయ ఉద్యోగులు ఆశా వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

# ఘనంగా జీనియస్ గ్లోబ్ స్కూల్లో
# జీనియస్ వెగీస్ మర్ట్ వేడుకలు

**గోనెగండ్ల డిసెంబర్ 13 సూర్యా న్యూస్** మండల కేంద్రంలో జీనియస్ గ్లోబల్ స్కూల్ నందు జీనియస్ వెగీస్ మర్ట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు



కూరగాయల వేషధారల్లో వచ్చి అలరించారు పిల్లలకు డబ్బుల విలువ మరియు కూరగాయల క్రయవిక్రయాల గురించి అవగాహన కల్పించారు. వైసీపీ మండల యూత్ నాయకులు నవాజ్ మాట్లాడుతూ పిల్లలకు కూరగాయల విశిష్ట తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గంగాధర్ రెడ్డి, ప్రిన్సిపాల్ ముల్ల జైబా ,ఏవో శ్రీనివాసులు విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించమంటే
# బెదిరించడం సరికాదు

**: ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)**

**ఆలూరు/హొళగుంద డిసెంబర్ 13సీమకిరణం:** అంగన్వాడీలకు రిటర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, వేతనాలు పెంచాలని గత నాలుగు సంవత్సరాలుగా ఆందోళన చేస్తుంటే వాటిని పరిష్కరించకుండా సమ్మెను కొనసాగిస్తే అంగన్వాడీలను తొలగిస్తామని బెదిరించడం సరైనది కాదని ప్రభుత్వానికి అంగన్వాడీల పట్ల చిత్తశుద్ధి ఉంటే అంగన్వాడి సమస్యల పట్ల సానుకూలంగా వ్యవహరించి అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు భారతి,బాల రంగమ్మ ,లక్ష్మి, సరస్వతి, సుజాత, ప్రభావతి ,పుష్పవతి, వెంకటలక్ష్మి ,పలువురు మండలాలకు చెందిన అంగన్వాడీ వర్కర్లు ఆయాలు డిమాండ్ చేశారు. బుధవారం నాడు అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని రెండో రోజు నిరవధిక సమ్మెలో భాగంగా అంబేద్కర్ విగ్రహం దగ్గర మానవహారం నిర్వహించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు నారాయణస్వామి, విద్యార్థి సంఘ నాయకులు మైన, గోవర్ధన్, తదితరులు మాట్లాడుతూ అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలన్నారు. ప్రమోషన్ లో రాజకీయ జోక్యం అరికట్టాలనీ, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలన్నారు. వైయస్సార్ సంపూర్ణ పోషణ మెను చార్జీలు పెంచాలన్నారు. గ్యాసును ప్రభుత్వమే సరఫరా చేయాలన్నారు. 2017 నుండి పెండింగ్ లో ఉన్న టిఏ బిల్లులు ఇవ్వాలన్నారు. లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాలలోని అంగన్వాడి కార్యకర్తలు,ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ రిమోట్ సెన్సింగ్ టీమ్ ఉపాధి హామీ పథకం పరిశీలన





**కొత్తచెరువు డిసెంబర్ 13 సీమకిరణం:** నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ టీమ్ అనిల్ కుమార్, గోవిందరాజు సైంటిస్టులు గత పది సంవత్సరాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కొత్తచెరువు మండలం బండ్లపల్లి పంచాయతీ నందు ఉపాధి హామీ పథకం పనులను పరిశీలన నిమిత్తం కొత్తచెరువు మండలం 13.12.2023 నుండి 14.12.2023 తేదీల యందు పర్యటన చేయడమైనది ముఖ్యంగా భూగర్భ జలాల పెంపుదల పచ్చదనం పెరుగుదల స్థిరాస్తులు కల్పన రైతులకు జీవనోపాధి మొదలైన అంశాలను పరిశీలన నిమిత్తం రావడమైనదనీ ఈ కార్యక్రమంలో ఎంఈ శివశంకర్, ఏపీ డి రఘునాథ్ రెడ్డి, ఏపీవో నాగిరెడ్డి, ఏపీడి ఆఫీస్ సిబ్బంది మనోహర్, రామ్మోహన్ రెడ్డి, సాంకేతిక సహాయకులు వెంకటేష్, నరసింహులు, హేమాద్రి పాల్గొన్నారు.

## అనాథలకు అండగా నిలిచిన జగనన్న ప్రభుత్వం

**మంత్రాలయం డిసెంబర్ 13 సీమకిరణం :** మంత్రాలయం గ్రామ శివారులోని శాంతి ధామ వృద్ధాశ్రమంలో అందరూ ఉండి అనాథలుగా మారిన వారికి జగనన్న ప్రభుత్వం



తోడుగా అండగా నిలిచిందని వైఎస్సార్సీపీ నేత లు జి. భీమారెడ్డి, విశ్వనాథ్ రెడ్డి అన్నారు. బుధవారం సచివాలయం-3 పరిధిలో భాగంగా ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో గడపగ డపకు మన ప్రభుత్వం కార్యక్ర మం నిర్వహించారు. కార్యక్ర మంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అమలు తీరును గురించి లబ్దిదారులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం శాంతి ధామ వృద్ధాశ్రమం వద్దకు వెళ్లి అర్హత ఉండి రేషన్, పెన్షన్లు పొందుతున్న వారిని ప్రభుత్వం అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. మిగతా వారికి కూడా త్వరలోనే పెన్షన్ లు మంజూరు



చేయిస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు వివరించారు. రెండో దశ భూసేకరణ పనులు పూర్తి కాగానే అర్హత ఉండి జగనన్న కాలనీల్లో ప్లాట్ లు రాని వారికి అందిస్తామని భరోసా కల్పించారు. వృద్ధాశ్రమం లో వృద్ధులకు వైద్య పరీక్షలు అవసరమని కోరిన వెంటనే డాక్టర్లను పంపించి వైద్య సేవలు అందించడం జరిగింది. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, సచివాలయ కో కన్వీనర్ రాఘవేంద్ర ఆచారి, ఉప సర్పంచ్ హొటల్ పరమేష్, పోలీసు శాఖ వారు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, బూతు కన్వీనర్లు, గృహ సారధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత కల్పిస్తూ, జీతాలను పెంచండి

## పత్తికొండ ఆర్డీవోకు వినతి పత్రాన్ని అందజేసిన చిప్పగిరి మండల ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 13 సీమకిరణం** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత మరియు వేతనాలను పెంచాలని పత్తికొండ ఆర్డిఓ రామలక్ష్మి కి చిప్పగిరి మండలం ఫీల్డ్ అసిస్టెంట్లు తాసిల్దార్



కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము గత కొన్ని సంవత్సరాలుగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నామని,తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని పత్తికొండ ఆర్డిఓ రామలక్ష్మి నీ కోరామన్నారు. కూలీలకు పనులను కల్పించుటం,పని దినాలు ఎక్కువ కల్పించడంలో దేశంలోనే రాష్ట్రాన్ని మొదటి స్థానంలో ఉంచడం కోసం క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు కృషి చేస్తున్నామని తెలిపారు. కనుక తమకు కనీస వేతనం కింద రూ.26,000 ఇస్తూ, మాండేసుకు టార్గెట్ విధానాన్ని రద్దు చేయాలని,ఫీల్డ్ అసిస్టెంట్ లందరికీ ఎఫ్టీఈ అమలు చేయాలని,అర్హత అనుభవం కలిగిన వారికి ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలని, క్యాష్ లెస్ హెల్త్ కార్డుల సౌకర్యం కల్పించాలని, ప్రమాదవశాత్తు మరణించిన ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎక్స్ గ్రేషియా 10 లక్షలు అందించాలని అనే కొన్ని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏపీ గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ (సిఐటియు) కింద పత్తికొండ ఆర్డిఓ రామలక్ష్మి, తాసిల్దార్ లక్ష్మీనారాయణకు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు ఆనంద్,మారుతి ప్రసాద్, లక్ష్మన్న పులిరాజు, నాగరాజు, రఘు,దేవేంద్ర,కదిరప్ప, ఓబులేసు,రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కవి సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**ఆచార్య మూల మల్లికార్జు నరెడ్డి**



**కడప కల్చరల్ డిసెంబర్ 13సీమకిరణం:** వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో డిశంబర్ 23, 24 తేదీల్లో కడప జిల్లా పరిషత్ సభా భవనంలో నిర్వహిస్తు న్న రెండు రోజుల మహాసభల్లో కవులందరూ పాల్గొనాలని వైయ స్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికా ర్జున రెడ్డి పిలుపునిచ్చారు. సుదీర్ఘ కాలం తర్వాత మన జిల్లాలో మహా సభలను నిర్వహిస్తున్నామని మన జిల్లా వైభవాన్ని చాటిచెబుతూ కవిత చెప్పాలని, కవి సమ్మేళనంలో పాల్గొనే ప్రతి కవి ముందుగా వైయస్సార్ జిల్లా రచయితల సంఘంలో 100 రూపాయలు చెల్లించి సభ్యత్వం తీసుకోవాలని, ఈ రెండు రోజులు జరిగే సభల్లో పాల్గొని సభలను విజయవంతం చేయాలని అన్నారు. కవి సమ్మేళ నంలో పాల్గొనే కవులకు శాలువ, జ్ఞాపిక, ప్రశంసాపత్రంతో పెద్దల సమక్షంలో సత్కరిస్తామని చెప్పారు. మన జిల్లా చరిత్ర, సంస్కృతీ వైభవాన్ని చాటిచెబుతూ పద్యాలు లేక వచన కవితారూపంలో 20 లైన్లకు మించకుండా ఉండాలని, ఈ జిల్లా కవులు, కళాకారులు, స్వాతంత్ర్య సమరయోధులు తదితర అంశాలపైన కవిత్వం రాయవచ్చని, సంఘంలో సభ్యత్వం తీసుకొనేవారు సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రమణ్యం 9704651414, కోశాధికారి డా. కొప్పోలు రెడ్డి శేఖర రెడ్డి 9032595101 నెంబర్లలో సంప్రదించాలని అన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రాన్ని అందించిన
# నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు

**పల్నాడు డిసెంబర్ 13సీమకిరణం** నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధ్యక్షులు డా " పి.సంపత్ కుమార్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ డా" కె ఆర్ రాజా ఆదేశాల మేరకు



పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ లోతోటి శివశంకర్ ను కలిసి పల్నాడు ప్రాంతంలో జరుగుతున్న వివిధ అవినీతి, అక్రమాలు, పలు అంశాలపై వినతి పత్రాన్ని అందించడం జరిగింది.కలెక్టర్ లోతోటి శివశంకర్ వెంటనే స్పందించి పల్నాడు ప్రాంతంలో అవినీతి,అక్రమాలు,జరగడానికి వీల్లేదని అలా చేస్తున్న వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని క్రింది స్థాయి అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పల్నాడు జిల్లా అధ్యక్షులు తాళ్లూరి సౌరిబాబు, ప్రధాన కార్యదర్శి షాలెం రాజు, జిల్లా పబ్లిక్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నడికుడి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు పత్రా బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# తప్పులు తడకగా ఉన్న ఓటర్ లిస్టును సరి చేయాలి

## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ దేవర గుడి జగదీష్ డిమాండ్

**గుంతకల్లు డిసెంబర్ 13 సీమకిరణం :**

గుంతకల్లు నియోజకవర్గం ఓటర్ లిస్టు లో అవకతవకులు చోటుచేసుకున్నాయని, తప్పులు తడకగా ఉన్నదని, దీనిని తక్షణమే విచారణ జరిపి సక్రమమైన ఓటర్ లిస్టు తయారు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో గుంతకల్లు ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గోవిందు , నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి మహేష్ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ సహాయ కార్యదర్శి గౌస్, విద్యార్థి యువజన సంఘాల నాయకులు ,పట్టణ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డి జగదీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అధికార పార్టీ జోక్యంతో ప్రతిపక్షాల ఓట్లు తొలగించినారని ఆరోపణ చేస్తూ ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో స్వయంగా కేంద్ర ఎన్నికల సంఘం జోక్యం చేసుకొని అనంతపురం జిల్లాలో జిల్లా స్థాయి అధికారులైన ఇద్దరు సీఈఓ లను సస్పెండ్ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలోనే జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ఓటర్ లిస్టులు సక్రమంగా అందిస్తారని ఆశించామని జగదీష్ పేర్కొన్నారు. కానీ గుంతకల్లు నియోజకవర్గం ఓటర్ లిస్టు పరిశీలిస్తే ,ఒక గుంతకల్లు పట్టణంలోని డబుల్ ,డబుల్ ఓటర్లు ,మరణించిన వారు, పట్టణం వదిలి పోయినవారు, ఓట్లు సుమారు 20 నుండి 25 వేలు ఓట్లు కనిపిస్తున్నాయని, ఇక నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 50 వేలు ఓట్లు ఇలాంటివి దర్శనమిస్తున్నాయని జగదీష్ తెలిపారు. ఈ దొంగ ఓట్లు ఓటర్ లిస్టులో ఉండటంవల్ల అధికార పార్టీ వారు దొంగ ఓట్లు వేయించడానికి పూనుకుంటారని జగదీష్ వాపోయారు. ప్రతి వారము ప్రతి మండలంలో అధికారులు రాజకీయ పక్షాన్ని పిలిచి ఓటర్ లిస్టు పై సలహాలు సూచనలు తీసుకుంటున్నారు. అయినప్పటికీ ఏ ఒక్క ఫిర్యాదును కూడా సరి చేయలేదు. అందువల్లనే ఓటర్ లిస్టు తప్పులతడక గా మారిందని ఆధారాలతో సహా పోలింగ్ స్టేషన్లో ,వరుస




నెంబర్లు, రెవెన్యూ వార్డు నెంబర్లను ,తెలియజేస్తూ వాటిలో నమోదైన దొంగ ఓట్లను ఆర్డిఓ కి లిఖితపూర్వకంగా తెలియజేయడం జరిగింది. ఉదాహరణకు పోలింగ్ కేంద్రం నెంబర్ 119 లో సీరియల్ నెంబర్ ఒకటిలో ఒకటి బార్ జీరో ఇంట్లో ఉన్న ఓట్లను చూపించడం జరిగింది. అంతేకాకుండా ఓటర్ లిస్టు తయారీలో వాడిన వ్యూ మ్యాప్ లో దూర ,దూర ప్రాంతాలను కలపడం జరిగింది. ఉదాహరణకు పోలింగ్ కేంద్రం 119 లో ఒకటో వార్డు, 16వ వార్డు, 18 వ వార్డులను కలిపి ఒక పోలింగ్ కేంద్రంగా చేశారు. ఒకటో వార్డ్ అంటే మోదీనాబాద్ ,18వ వార్డు తిలక్ నగర్ ,మూడు నాలుగు కిలోమీటర్లు దూరం ఉంటుంది. ఒకటో వార్డు అంబయ్య కొట్టాలకు, తిలక్ నగర్ కు మూడు కిలోమీటర్ల పైన దూరం ఉంటుంది .ఇలాంటి దాన్ని ఒక పోలింగ్ కేంద్రం చేశారు .ఇది చాలా అ శాస్త్రీయంగా ఉంది .ఇక ఓటర్ లిస్టు పైన ప్రింట్ చేసిన వీధుల పేర్లు రాజేంద్రనగర్కు తిలక్ నగర్ అని ,తిలక్ నగర్కు నాగప్ప కొట్టాలని, అమాలి కాలనీకి హౌసింగ్ బోర్డ్ కాలనీ అని, ఈ విధంగా తప్పులతడకగా ఓటర్ లిస్టు తయారు చేశారు. అందువల్ల ప్రజలను రాజకీయ పార్టీలను గందరగోళానికి గురి చేసే విధంగా ఓటర్ లిస్ట్ ఉంది. అందువల్ల దీనిపైన రాష్ట్ర ఎన్నికల కమిషన్కు కూడా ఫిర్యాదు చేస్తామని జగదీష్ తెలిపారు. గుంతకల్లు ఆర్డీవో ,తాసిల్దార్ కార్యాలయం నుంచి బయటకు వచ్చి సిపిఐ నాయకులతో మెమోరాండం తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు సురేష్ ఈశ్వరయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే దేవేంద్ర ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప ప్రజానాట్యమండలి పట్టణ అధ్యక్ష కార్యదర్శి లు ప్రసాద్ పుల్లయ్య, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వినోద్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ మెంబర్ వేణు ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంశి నందు రైతు సంఘం నియోజకవర్గ నాయకులు ఉమర్ భాష మరియు సిపిఐ నాయకులు నూర్ భాషా పాత గుంతకల్లు హమాలీలు మిల్లు హమాలీలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మంత్రి పొంగులేటి ని కలిసిన శ్రీవాణి దంపతులు



పినపాక /మణుగూరు డిసెంబర్ 13 సీమకిరణం : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రి గా పదవి చేపట్టిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని బుధవారం పినపాక నియోజక వర్గం లోని సమత్ బట్టుపల్లి సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకు రాలు పోలబోయిన శ్రీవాణి తిరుపతయ్య దంపతులు హైదరాబాదులోని పొంగులేటి తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఘనంగా కార్తీక మాస ముగింపు వేడుకలు

కాకినాడ /గండేపల్లి డిసెంబర్ 13సీమకిరణం : గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో బుధవారం నాడు కార్తీక మాస ముగింపు వేడుకలు కన్నుల పండుగగా,





నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామంలో గల నీల కుండీల పేటలో రామాలయం నందు ఘనంగా జరిగాయి. సుమారు 500 మంది పైగా చిన్నారులు, మహిళలు అఖండ జ్యోతిని శిరసపై పెట్టుకుని భాజ భజంత్రీలు, మంగళ వాయి ద్యాలు నడుమ భజన కీర్తనలు పాడుకుంటూ స్వామివారిని పల్లకిలో ఊరేగింపుగా గ్రామం అంతట శివనామ స్మరణలతో నగర సంకీర్తన నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అడ్డతీగల కు చెంది పవనగిరి గురువులు తణుకు వెంకటరామయ్య దంపతులను ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు భజన బృందం వారు తీసుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. అన్న సమారాధన కార్యక్రమానికి గ్రామం నుంచే కాక చుట్టుపక్క గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తెలగ రెడ్డి భద్ర రావు, దార్లంక శ్రీను కంచర్ల వెంకటేశులు పాల్గొన్నారు.

### ఆటో కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు

## ఏర్పాటు చేయాలి: ఏఐటీయూసీ

కడప ఏడురోడ్లు డిసెంబర్ 13సీమకిరణం: ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం కడప నగర సమితి ఆధ్వర్యంలో పాత రిమ్స్ దగ్గర ఉన్న ఆటో స్టాండ్ వద్ద నిరసన చేపట్టారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.





నాగసు బ్బారెడ్డి, జిల్లా డిప్యూటీ సెక్రటరీ కేసి.బాధ్ధుల్లా, ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దే మద్దిలేటి లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆటో కార్మికుల సమస్యలపై కార్మికు లందరూ సంఘటి తంగా ఉద్యమించాలని వారు కార్మికులకు పిలుపు నిచ్చారు. ఆటో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఆటో కార్మికులపై పోలీసులు ఈ చలానాల పేరుతో ఆటో కార్మికులను వేధిస్తున్నారని ఈ చలానాలను రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న నిరంతర సమస్యలపై, పాలకులు కార్మిక వ్యతిరేక విధానాలపై ఏఐటీ యూసీ అండతో ఉద్యమించా లన్నారు. నిత్యవసర ధరల పెంపుదల, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుకు వ్యతిరేకంగా జరుగు ప్రజా పోరాటలలో కూడా భాగస్వామ్యం కావాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా డిప్యూటీ సెక్రెటరీ మల్లికార్జున, ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం కడప నగర కార్యదర్శి ఆవుల నారాయణ, అధ్యక్షుడు పుల్లయ్య , జిల్లా ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి, ఖాజా హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

### పిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## వరలక్ష్మికి ఆర్థిక సహాయం

కావలి డిసెంబర్ 12 సీమకిరణం : దీపంతో ఇల్లు కాలిపోయిన సంఘటన నెల్లూరు జిల్లా కావలిలో చోటు చేసుకుంది. దీపం వెలిగించి పనుల నిమిత్తం బయటకు వెళ్లిన దొడ్డ



వరలక్ష్మి, తిరిగి ఇంటికి వచ్చేసరికి దీపం అంటుకుని ఇల్లు మొత్తం కాలిపోవడం జరిగింది. సమా చారం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు. సుమారు రెండు లక్షలు ఆస్తి నష్టం వాటిల్లిందని వరలక్ష్మి తెలిపారు. పి ఎస్ ఆర్ ట్రస్ట్ అధినేత పసుపులేటి సుధాకర్ ఆదేశాలతో ట్రస్ట్ సభ్యులు గుర్రంకొండ అరుణ్ కాలిపోయిన ఇల్లును పరిశీలించి వరలక్ష్మికి ధైర్యం చెప్పి ఆమెకు ఆర్థికంగా సహాయం చేశారు.

### జీతభత్యాలు పెంచాలని నిరవధిక సమ్మె నిర్వహించిన

## అంగన్వాడి యూనియన్

పెద్దవడుగూరు డిసెంబర్ 13 సీమకిరణం ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరవదిక సమ్మెకు మండలంలో ఉన్న



అంగన్వాడీ టీచర్లు మరియు ఆయాలు హాజరై . ప్రస్తుతం ఇచ్చే జీతాలు మా కష్టానికి తగ్గ ప్రతిఫలం కాదని కనీస వేతనం 26,000 ఇవ్వాలని టి ఏ డి ఏ లను ఇవ్వాలని సక్రమమైన పద్ధతిలో జీతాలు ఇవ్వాలని లబ్ధిదారులకు సరైన సరుకులు సరఫరా చేయలని ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తెలంగాణ కంటే ఎక్కువ జీతాలు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ప్రస్తుతం ఆ హామీ అమలుకు నోచుకోవడం లేదని హామీ నెరవేర్చకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు తెలియ చేయడం జరిగింది. తక్షణమే ప్రభుత్వం స్పందించి మా జీతాలు పెంచాలని డిమాండ్ చేయడం జరిగింది.

### డా.అడ్డాల వైద్య మరియు సమాజ...

# సేవలు అభినందనీయం

కాకినాడ రూరల్ డిసెంబర్ 13సీమకిరణం : స్థానిక ఎ పి ఐ ఐ సి కాలని లోని 25 మంది మహిళల కు డా అడ్డాల సత్యనారాయణ జానకిరమ దంపతుల చే నూతన వస్త్రాలు పంపిణీ చేసారు. ఈ సంధర్భంగా నిమ్మకాయల వెంకటేశ్వర రావు మాట్లాడుతూ"మన సమాజం లో సేవాతత్పరత కలిగిన డా అడ్డాల సత్యనారాయణ వంటి వ్యక్తుల వలన ఎంతో మంది పేద ప్రజల కు వైద్యం అందుతుందని అన్నారు. డా అడ్డాల పాతిక సంవత్సరాలుగా చేసిన సేవలకు ఈ సంవత్సరం ఆయనకు రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో నాలుగు పురస్కారాలు అందుకున్నారని అన్నారు. అడబాల రత్న ప్రసాద్ మాట్లాడుతూ"డా అడ్డాల రెండున్నర దశాబ్దాల గా కొన్ని వేల దంత వైద్య శిబిరాలు నిర్వహించారని, ఈ



రోజున ఇక్కడ 25 మంది మహిళల కు చీరలు అందచేయటం అభినందనీయమని అన్నారు. డా అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ"గత 25 సంవత్సరాలుగా దంతవైద్య రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికత ని మా శ్రీ సత్య దంత వైద్యశాల లో అందుబాటు లోకి తీసుకువస్తున్నామని అన్నారు ,అలాగే అన్ని వర్గాల ప్రజల కు ఖరీదైన దంత వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చామని అన్నారు. రెండున్నర దశాబ్దాల గా మమ్మల్ని ఆదరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో అడ్డాల జానకిరమ అడ్డాల సత్య సాహితి, శిరీష, కుమార్, భవాని, రాజా, మహిళలు పాల్గొన్నారు.

## వరలక్ష్మికి 50,000 ఆర్థిక సాయం చేసిన కావలి ఎమ్మెల్యే

కావలి డిసెంబర్ 13 సీమకిరణం : కావలి టౌన్ 18వార్డ్ నందు దుడ్డు వరలక్ష్మీ కి చెందిన ఇల్లు కాలిపోవడంతో కావలి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే వెంటనే





స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని కాలిపోయిన ఇల్లును పరిశీలించి 50,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించరు. వరలక్ష్మి కి మనోధైర్యాన్ని ఇచ్చిరు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి 18వార్డ్ కు చెందిన వరలక్ష్మి కి కావలి టౌన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి 5,000, నెల్లూరు వెంకటేశ్వర్ రెడ్డి 5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి సచివాలయ కన్వీనర్ అయిన వరలక్ష్మి ఇంటిలో దీపం పెట్టి గుడికి వెళ్లి వచ్చే సమయంలో తన ఇల్లు దీపం కాలికి కాలిపోయిందని అయితే ఈ విషయం నాయకులు తమ దృష్టికి తీసుకువచ్చారని వరలక్ష్మికి అన్ని విధాలుగా ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు .తక్షణమే వరలక్ష్మికి కాలనీని నిర్మించి ఇవ్వాలని వార్డు ఇన్చార్జ్ లకు ఆదేశాలు జారీ చేశారు. అలాగే ఆమెకి ఇల్లు నిర్మించి ఇస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో 18వార్డ్ ఇంచార్జి అబ్దుల్లా వైయస్ ఆర్ సీపీ నాయకులు ప్రసాద్ రెడ్డి ,రాజా ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న బాటలో మనమందరం నడుద్దాం

### మాజీ వైస్ చైర్మన్ మాసపల్లి సాయికుమార్

ధర్మవరం డిసెంబర్ 13 సీమకిరణం ధర్మవరంలో 21వ వార్డు సిద్దయ్యగుట్ట సచివాలయం బుధవారం నాడు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



ఈ కార్యక్రమానికి భాగంగా మాజీ వైస్ చైర్మన్, జెసిఎస్ పట్టణ కన్వీనర్ మాసపల్లి సాయికుమార్ మాట్లాడుతూ..గత తెలుగుదేశం ప్రభుత్వానికి - వైఎస్సార్సీపీ నాలుగున్నర ఏళ్లలో పరిపాలనా సంస్కరణలు, వినూత్న కార్యక్రమాల ద్వారా దేశమంతా ప్రశంసించేలా మన రాష్ట్రం సాధించిన పురోభివృద్ధిని అందరికీ క్షుణ్ణంగా తెలియజెప్పేలా అలాగే గత తెలుగుదేశం ప్రభుత్వానికి - వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని చాటి చెప్పేందుకు గౌరవ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమానికి రూపకల్పన చేశారని తెలిపారు. జగనన్న పాలనలో జరిగిన మంచిని ప్రజలకు చెప్పేందుకు.. 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన విషయాన్ని మేనిఫెస్టో చూపిస్తూ వివరించి, మళ్లీ జగనన్నని సీఎంగా చేసుకోవాలని చెప్పే అద్భుతమైన కార్యక్రమమే వై ఏపీ నీడ్స్ జగన్ పేర్కొన్నారు. 2019లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఒక భగవద్గీత లాగా ఒక కురాన్ లాగా ఒక బైబిల్ లాగా భావించి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత మన జగన్ మోహన్ రెడ్డి అదేవిధంగా దేశంలో ఎక్కడ లేని విధంగా సచివాలయం వ్యవస్థ, వాలంటీర్ ద్వారా నేరుగా లబ్ధిదారులు ఖాతాలోకి జమ చేయడం జరుగుతుంది. అదే విధంగా ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఏ విధంగా అభివృద్ధి చేశారు ప్రజలకు వివరించడం జరిగింది. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా ఉన్న చంద్రబాబు నాయుడు నాడు ఇవ్వలేని భవిష్యత్తు గ్యారెంటీ ఇప్పుడు ఎలా ఇస్తారు అని ప్రశ్నించారు. మాట ఇచ్చి మోసం చేయడమే చంద్రబాబు గ్యారెంటీ అని ఎద్దేవా చేశారు. అదేవిధంగా వార్డు సంక్షేమ మరియు అభివృద్ధి డిజిటల్ బోర్డును ఆవిష్కరించడం జరిగింది. వైఎస్ఆర్సిపి జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాచర్ల లక్ష్మి, జి సి ఎస్ పట్టణ కన్వీనర్, మాజీ వైస్ చైర్మన్ మాసపల్లి సాయికుమార్, వార్డు కౌన్సిలర్ కత్తే ఆదిలక్ష్మి, వార్డ్ ఇన్చార్జిలు కత్తే పెద్దన్న, చాంద్ భాష, నీలూరి ప్రకాష్, 13వార్డ్ ఇంచార్జ్ సుభాన్, సచివాలయ కన్వీనర్లు గృహసారథులు వాలంటీర్స్, వార్డ్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### న్యాయవాదులకు న్యాయం చేకూర్చే అంతవరకు

## మా పోరాటాలు ఆగవు..

### బార్ అసోసియేషన్ ప్రతినిధులు

ధర్మవరం డిసెంబర్13 సీమకిరణం : భూ హక్కు చట్టాన్ని రద్దు చేసేంతవరకు మా పోరాటాలను ఆపమని ధర్మవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి విజయరాఘవేంద్ర తెలిపారు.



ఈ సందర్భంగా బుధవారం కోర్టు ఆవరణములో న్యాయవాదులు రిలే నిరాహార దీక్షలను నిర్వహించారు. ఈ దీక్షలో మొదటి రోజున న్యాయవాదులు సుబ్బారావు, కృష్ణమూర్తి, విజయ రాఘవేంద్ర, లక్ష్మీనారాయణ, కృష్ణమోహన్, సుమలతలు కూర్చున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేకమైన ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. స్థిరాస్తి విషయములో తగాదాలు ఏర్పడితే పరిష్కరించే అధికారం సివిల్ కోర్టుల పరిధిలో నుంచి తప్పించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే జిల్లాలకు అప్పగిస్తారడం సరైన పద్ధతి కాదని తెలిపారు. ఈ క్రిమినల్ నిర్ణయంపై అప్పిలు అధికారం హైకోర్టుకు మాత్రమే ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టాలతో సంబంధం లేకుండా సహజ న్యాయ సూత్రాల ఆధారంగా తీర్పులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ తీర్పులు రెవెన్యూ అధికారుల విచక్షణ పై అవకాశం ఉంటుందని తెలిపారు. ఇటువంటి వీరిపై రాజకీయ ఒత్తిళ్లు ఉండే అవకాశం ఉందని, దీనివల్ల సామాన్యుడికి అన్యాయం జరిగే పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు. ఈ దీక్షలకు మద్దతుగా ధర్మవరం పట్టణ టిడిపి నాయకులు చిగిచెర్ల ఓబిరెడ్డి, పరిసే సుధాకర్, కమతం కాటమయ్య,ఫణి కుమార్, చట్ట లక్ష్మీనారాయణ, తదితరులు దీక్షలో పాల్గొని మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జూనియర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

తుగ్గలి డిసెంబర్13 సీమకిరణం : మండల కేంద్రమైన తుగ్గలి లోనే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారము విద్యార్థులు విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి రామ వెంకటేష్



గౌడ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రస్తుత పరిస్థితుల్లో సైన్స్ విజ్ఞానంపై అవగాహన కలిగి ఉండాలని ఆయన విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన వివిధ సైన్స్ పరికరాలను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, జయలక్ష్మి ,సైన్స్ ఉపాధ్యాయులు దాస్య నాయక్,బాబురావు,సాబీర్ అలీ సౌజన్య,పాఠశాల ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

## మిరప పంట బ్రతికించుకోవడానికి రైతులు విశ్వ ప్రయత్నలు

పెద్దవడుగూరు డిసెంబర్ 13 సూర్యన్యూస్ : మండలంలో చాలా మంది రైతులు కాలువ నీటి మీద అశతో మిరప పంటని సాగు చేయడం జరిగింది. అయితే కాలువ నీరు మోరయించడంతో కోతకు వచ్చిన పంట ఎక్కడ ఇబ్బంది పడుతుందో అనే భయం



పట్టుకుంది దానికి పరిష్కార దిశగా రైతు పెద్ద కాలువ నుండి ట్యాంకర్లతో నిరుని తోలుకుంటుండడం విశేషం. దీని పై అధికారులు ఎలా స్పందిస్తారో రైతు ఇబ్బంది పై ప్రజా ప్రతినిధులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

## ఎమ్మెల్యే పాయం ని ఘనంగా సన్మానించిన ప్రజాసంఘాల నాయకులు

### ముఖ్యఅతిథిగా హాజరైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య చారి

పినపాక /మణుగూరు డిసెంబర్ 13 సీమకిరణం : సిపిఐ పార్టీ మద్దతుతో కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందిన పాయం వెంకటేశ్వర్లును మణుగూరు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో బుధవారం సిపిఐ కార్యకర్తలు, నాయకులు, ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాష, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య లు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సత్కరించారు. తదనంతరం వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి పెద ప్రజల కొరకు పాటుపడాలని గత ప్రభుత్వంలో గెలిచినటువంటి ప్రతినిధులు ప్రజలను విస్మరించారని అందుకే వారికి తగిన బుద్ధి చెప్పారన్నారు. సిపిఐ నాయకులు పినపాక నియోజకవర్గం లో కష్టపడి కాంగ్రెస్ పార్టీని గెలిపించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సన్మాన గ్రహీత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద ప్రజల కు అండగా ఉంటానని వారి సంక్షేమం కోసం పనిచేస్తానని కార్యకర్తలు ఏ కష్టం వచ్చినా నా దగ్గరకు రావచ్చని అన్నారు. కార్మికుల అన్ని రంగాల సంక్షేమం కోసం పనిచేస్తానని మీకు అండగా నేనుంటానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ



ఎజెండా పేద ప్రజలకు సంబంధించిన అన్ని వర్గాలకు సంబంధించిన అజెండాగా రూపొందించబడిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టిపిసి సి నాయకులు చందా సంతోష్, మండల అధ్యక్షులు కరివేది వెంకటేశ్వరరావు (కె.వి.ఆర్), ఉపసర్పంచ్ పుచ్చకాయల శంకర్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు శివ, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, జిల్లా నాయకులు పాకలపాటి చందు, జిల్లా కార్యవర్గ సభ్యులు కమటంవెంకటేశ్వరరావు రేసు ఎల్లయ్య, ఏడు మండల కార్యదర్శి లు దుర్గ్యల సుధాకర్, జంగం మోహన్ రావు, జిల్లా సమితి సభ్యులు ఆర్ లక్ష్మీనారాయణ ,వై రాంగోపాల్, రేసు ఎల్లయ్య, అనంత నేని సురేష్, వంగర సతీష్, సొందే కుటుంబరావు,ఎస్ కే సర్వర్, ఏరాల శ్రీనివాస్, వేల్పుల మల్లికార్జున్, నల్లజాల సత్యనారాయణ, వరలక్ష్మి, ఎడారి రమేష్, గద్దం మనోహర చారి, కృష్ణ, తోట రమేష్ , ఎస్వీ నాయుడు, జకుల రాజబాబు సర్పంచ్ బాడిస సతీష్ ఎంపీటీసీలు కామిశెట్టి రామారావు ,పాయం లక్ష్మయ్య, మంగి వీరయ్య ప్రజాసంఘాల నాయకులు, మండల ,పట్టణ కార్యవర్గ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై సన్మానించారు.

సీమకిరణం
గురువారం 14 డిసెంబర్, 2023

## సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకే

# సైన్స్ విజ్ఞాన సదస్సు

### మండల ఇంచార్జీ పి మురళీ మోహన్ రెడ్డి

**కోసిగి,డిసెంబర్13, (సీమకిరణం న్యూస్) :** విద్యార్థుల్లోని సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకే సైన్స్ విజ్ఞాన సదస్సు ఉపయోగపడుతాయని మండల ఇంచార్జీ పి మురళీ మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే వై బాలనాగి రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రము కోసిగి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యందు ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు ఖలీల్ అహ్మద్ అధ్యక్షతన యంఈఓలు మైనుద్దీన్, నాగేశప్ప నేతృత్వంలో మం డల సైన్సు విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా పి మురళీ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు తయారు చేసిన మానవ





జీవితంలో ఉపయోగపడే నమూనాలను ప్రదర్శనలో ఉంచగా,వాటి ప్రయోజనాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలని, నేటి నుంచే విద్యార్థులు తమ విజ్ఞానాన్ని ఇలాంటి సైన్స్ ఫేర్ కార్యక్రమాల ద్వారా ప్రదర్శించాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో యంపీపీ ఈరన్న,ఆర్లబండ సహకార సంఘం అధ్యక్షులు నరసింహులు,మహాంతేష్ స్వామి,యన్ నాగరాజు, మంగమ్మ,హెూళగుంద కోసిగయ్య,ముకుంద కృష్ణమూర్తి,కాంట్రాక్టు నాగరాజు,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధిలో రాణించాలి

### రిలయన్స్ ఫౌండేషన్, ఆర్డీప్ సంస్థల ఆధ్వర్యంలో కుట్టు మిషన్ పనిముట్లు పంపిణి

**కోసిగి, డిసెంబర్13, (సీమకిరణం న్యూస్) :** కోసిగి మండల పరిధిలోని డి బెళగల్ గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్ మరియు ఆర్డీప్ సంస్థల ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుమిషన్ పనిముట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ అధికారి రేఖ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న పరిస్థితిలో మహిళలు స్వయం ఉపాధిలో రాణించాలని పిలుపు




నిచ్చరు అదేవిధంగా కుటుంబం పై ఆర్థిక భారలను తగ్గించడానికి లు వలసలు అధికంగా వెళుతున్నారు. అలా వెళ్లకుండా స్వయం ఉపాధి ఎంచుకొని ఇక్కడే ఆర్థికంగా నీలాదొక్కుకుని కుటుంబం కు అండగా ఉండే విధంగా మీ నైపుణ్యలను పెంపోదించేందుకు గ్రామం మరియు మండలం అభివృద్ధి చెందేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం అవ్వాలని కోరారు మహిళలు గ్రూపు లు గ ఏర్పడి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆదర్శంగ నిలవాలని కోరారు కావాల్సిన సమాచారం అవగాహన శిక్షణ కార్యక్రమం లు రిలయన్స్ ఫౌండేషన్ మరియు ఆర్డీప్ సంస్థలు మీకు సేవలు అందిస్తాయని తెలియజేసారు ఈ కార్యక్రమం లో రిలయన్స్ ఫౌండేషన్ ఆర్డీప్ కార్యకర్త భీమేష్, సర్పంచ్ పద్మమ్మ, మాజీ సర్పంచ్ నర్సన్న, వీఆర్‌ఏ హేమంతు మహిళ టైలర్లు ప్రజలు పాల్గొన్నారు.

## ధైర్యం గా ఉండండి

# అధైర్య పడవద్దు : మాజీ మంత్రి పల్లె

**పుట్టపర్తి :డిసెంబర్ 13 సీమకిరణం**109 ఏళ్ల శతాధిక వృద్ధురాలు కుర్లి లక్ష్మమ్మ ను పరామర్శించిన మాజీ మంత్రి సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి లో చికిత్స పొందుతున్న పలువురిని పరామర్శిం చిన మాజీ మంత్రి శతాధిక వృద్ధు రాలు లక్ష్మమ్మ ఆరోగ్య వివరాలను అడిగి తెలు సుకున్న మాజీ మంత్రి మీ ఆరోగ్యాన్ని చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలని శతాధిక వృద్ధు రాలైన కుర్లి లక్ష్మమ్మను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరామ ర్శించి ఆమెను



ఆప్యా యంగా పలకరించారు . ఓడి చెరువు మండలం తిప్పేపల్లి పంచాయతీ ఉంట్లవారి పల్లి కి చెంది న శతాధిక వృద్ధురాలకు 109 ఏళ్లు ఉన్న లక్ష్మమ్మ గత రెండు రోజుల కిందట ఇంటి వద్ద అకస్మా త్తుగా కింద పడి కాలు విరగడంతో పుట్టపర్తి స త్యసాయి సూపర్ స్పెషా లిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను బుధవారం మాజీ మంత్రి పరామర్శించి ఆమె కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. 109 ఏళ్లు కలిగిన లక్ష్మమ్మ ఎంతో క్రమశిక్షణతో నిత్య ఆహార అలవాట్లు ,మంచి పోషకాహారం తినడం స్వతహాగా పనులు చేసుకోవడం వల్లనే ఆమె ఎంతో ఆరోగ్యంతో ఉందన్నారు. ఇప్పటి ఆహార అలవాట్లు, వాతావరణ మార్పులు వల్ల ఈ తరం వారికి ఆరోగ్యాలు బాగా దెబ్బతింటున్నాయని గుర్తు చేశారు . లక్ష్మమ్మ అవ్వ కు కాలు విరిగినా ఎంతో గట్టిగా ఉందని ,ఆమె గతంలో తిన్న మంచి పోషక విలువలతో కూడిన ఆహారమే కారణం అన్నారు. ఆమె ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆమెకు మెరుగైన వైద్యం అందించాలని ఎక్కడున్న వైద్యులకు సూచించారు. ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని ఆమెకు ,వారి కుటుంబ సభ్యులైన కుమారులు శంకర్ రెడ్డి , రామమోహన్ రెడ్డి ,శాంతమ్మ ,మనుమడు సంతోష్ రెడ్డి కి భరోసా ఇచ్చారు. అలాగే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నియోజకవర్గంలోని పుట్టపర్తి మండలం యర్ర నాగప్ప , నంజప్ప, కొత్త చెరువుకు చెందిన లక్ష్మీదేవి మనవరాలు శశాంక్ కర్ణాటక నాగేపల్లి చెందిన చిన్న నరసింహులు తోపాటు పలువురిని పరామర్శించి వారికి ధైర్యం చెప్పి వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి భరోసా ఇచ్చారు. మాజీ మంత్రివర్యులు టిడిపి సీనియర్ నాయకులు ఓబులేసు, బొమ్మయ్య ,అంబులెన్స్ రమేష్ తదితరులు ఉన్నారు.

# విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న జగనన్న : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

### హసనాపురంలో ఐటీఐ కళాశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**నెల్లూరు, ఆత్మకూరు,ఏఎస్ పేట, డిసెంబర్ 13,(సీమకిరణం న్యూస్) :** రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తూ భావితరాల అభివృద్ధికి బాటలు వేస్తున్నారని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఏఎస్ పేట మండలం హసనాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఐటిఐ కళాశాలను ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిచేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పోటి ప్రపంచంలో పారిశ్రామిక నైపుణ్యాభివృద్ధి శిక్షణతో అత్యధిక ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని, ఒక ఇంజనీర్ కింద 16 మంది ఐటీఐ చదివిన వారు అవసరమవుతారని, తెలిపారు. విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందాలని తెలిపారు. మండలంలోని హసనాపురంలో రూ. 6. 76కోట్లతో నిర్మించిన నూతన ఐటీఐ కళాశాల భవనాన్ని వర్క్ షెడ్లనుఆయన ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో కలసి లాంఛనంగా ప్రారంభించారు. ఐటీఐ కళాశాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి శాలువాలు కప్పి పూలమాలలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అలాగే ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా కళాశాలలు మూడు ఉన్నాయని, ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఐటీఐ కళాశాలలకు శాశ్వత భవనాలు ఉన్నాయని, ప్రస్తుతం ఏఎస్ పేట మండలం హసనాపురంలో శాశ్వత భవనంలో కళాశాలను ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. మండల కేంద్రమైన సంగంలో ఏడీఎఫ్ సౌజన్యంతో ప్రైవేట్ భాగస్వామ్యంతో ఐటీఐ కళాశాల నిర్మాణం జరుగుతుందని వివరించారు విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.లక్ష కోట్ల వరకు ఖర్చు చేస్తుందని, అమ్మఒడి, నాడు, నేడు, జగనన్న విద్యాదీవెన, విదేశి విద్య తదితర పథకాలను ప్రవేశపెట్టి అభివృద్ధి చేయడం జరిగిందని, అనంతరం ఐటీఐ, ఇంజనీరింగ్ విద్యపై దృష్టి సారించడం జరిగిందని అన్నారు తల్లిదండ్రులకు ఎలాంటి కష్టం లేకుండా ప్రభుత్వమే విద్య కోసం విద్యార్థులకు ఖర్చు చేస్తుందని తెలిపారు భవిష్యత్తులో ఐటీఐ చదివిన వారు చాలా అవసరమవుతారని, ఇప్పటి నుంచే విద్యార్థులు ఐటీఐ లాంటి కోర్సుల్లో చదివే విధంగా ప్రోత్సహించేలా ఆత్మకూరు నియోజకవర్గంలో మూడు ఐటీఐ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని, హసనాపురంలో ఏర్పాటు చేసిన ఐటీఐ కళాశాల అన్ని వసతులతో ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు అలాగే విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి కోసం



ఐటీ వారిని భాగస్వాములను చేసి కళాశాలలో నూతన పరికరాలతో వర్క్ షాప్ ను ఏర్పాటు చేసి వారికి మరింత ప్రోత్సాహం కలిగిస్తామని, ఇంకా ఈ ప్రాంతంలో విద్యార్థులకు ఇక్కడ ఉండే విధంగా హాస్టల్ సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారుదూర ప్రాంతాల నుంచి విద్యార్థులు ఇక్కడకు వచ్చి విద్యాభ్యాసం చేసే విధంగా ప్రోత్సహిస్తామని, రాబోయే రోజుల్లో పారిశ్రామికాభివృద్ధి నైపుణ్యం కలిగిన విద్యార్థులు అవసరమనే విషయం గుర్తించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు అంతకు ముందు కళాశాల ఆవరణలో ఓ మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యతను కళాశాల వారు తీసుకోవాలని, విద్యార్థులను మొక్కల పెంపకంపై ప్రోత్సహించాలని ఆయన సూచించారు అలాగే సోమశిల ఉత్తర ద్వారా రైతులకు మూడు టీఎంసీల నీటిని విడుదల చేయడం జరిగిందని పేర్కొన్నారు నీటిని పొదుపుగా వాడుకోవాలని రైతులకు సూచించారు ప్రతి ఎకరాకు నీటిని అందించి రైతులు నష్టపోకుండా చర్యలు చేపడతామని తెలిపారు అలాగే సంగం కలిగిరి రోడ్డు మరమత్తుల త్వరలో చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ ఎంపీపీ బి పద్మజా రెడ్డి రాజవోలు మాజీ సొసైటీ అధ్యక్షులు కాటంరెడ్డి నరసింహారెడ్డి రాజవోలు సొసైటీ అధ్యక్షులు కల్లూరు ప్రభాకర్ రెడ్డి జె సి ఎస్ మండలకన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి అంబవరపు కోటిరెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాష సర్పంచ్ వెంకట కృష్ణయ్య, ఏఎస్పేట సర్పంచ్ భర్త షేక్ జిలాని భాష, వైఎస్ఆర్సిపి నాయకులు సూర శ్రీనివాసులు రెడ్డి ,తిప్పిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి, కాటూరు జనార్దన్ రెడ్డి నేలపాటి శ్రీనివాసులు మాలాద్రి నాయుడు గూడ భాస్కర్ రెడ్డి శ్రీహరిషేక్ షేక్ జాకీర్ షేక్ షబ్బీర్ షేక్ షేరాజ్ అలీ రియాజ్ అహ్మద్ కృష్ణారెడ్డి రవీంద్రారెడ్డి తహసిల్దార్ పి లక్ష్మీ నరసింహ ఆర్ ఐ రవితేజ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ గౌస్ బాషా సూపరెంటెంట్ పద్మావతి ట్రైనింగ్ ఆఫీసర్ గిరి డి టి ఓ రాజశేఖర్ కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## ధవలేశ్వరం వెంకటేశ్వర దేవస్థానములో...

# భారీ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న చందన

**రాజమహేంద్రవరం / ధవలేశ్వరం డిసెంబర్ 13 సీమకిరణం:** రాష్ట్ర పచ్చదనం మరియు సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ మరియు రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్రావు ధవలేశ్వరం లో బుధవారం శ్రీవేంకటేశ్వర స్వామివారి మహా అన్నసమారాధన కార్యక్రమాల్లో పాల్గొని అనంతరం భక్తులకు అన్నసమా రాధన చేశారు. శ్రీవెంకటేశ్వర స్వామి వారి దేవా లయంలో కార్తీక మాసం ముగింపు సంద ర్భంగా భారీ అన్నదాన కార్య క్ర మం జరిగింది.చందన నాగేశ్వర్ కు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చందన నాగేశ్వర్ మాట్లాడుతూ. అన్ని దానాల కంటే అన్నదానం మేలని, వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో కార్తీక మాసం ము గింపు సందర్భంగా 5000 వేల మంది ప్రజలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది అన్నారు.ధవలేశ్వరం లో వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద జరిగిన అన్నదానకార్యక్రమం లో ధవలేశ్వరం వైయస్సార్సీపి కన్వీనర్లు, సాధనాల శివ, తలారి ప్రసాద్, హమీద్ భాష, సత్య వెంకటరమణ, పసుపులేటి దేవి, సరిత రాణి, పెన్నాడ లక్ష్మి తదితర వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ ఇన్చార్జి మార్పులే

# జగన్ పతనానికి నాంది

### టీడీపీ జిల్లా అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గ ఇన్చార్జి బి.కె పార్థసారథి

**పెనుకొండ డిసెంబర్ 13 సీమకిరణం** పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ బీకే పార్థసారథి, విలేకరుల సమావేశం నిర్వహించారు సమావేశం లో టిడిపి మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్య క్షులు పార్థసారథి, మాట్లాడుతూ నియోజకవర్గ ఇన్చార్జిలను మార్చిన మా త్రాన వైయస్సార్ పార్టీ గెలుస్తుందని అనుకోవడం జగన్ మూర?త్వానికి నిదర్శనం అన్నారు నీ ఇన్చార్జులు 20% తప్పు చేస్తే జగన్మోహన్ రెడ్డి 80% తప్పులు చేశారని ఆరోపించారు ఇక మూడు నెలలు మాత్రమే జగన్మోహన్ రెడ్డి, పరిపాలన ఉంటుందని తరువాత నారా చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కన్వీనర్లు సిద్ధ లింగప్ప, రవిశంకర్, నరహరి,జిల్లా అధికార ప్రతినిధి రోద్దం నరసింహులు, నియో జకవర్గ కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ్య, సర్పంచ్ శ్రీనివాసులు, జావీద్, చంద్రకాంతమ్మ, నాగప్ప, సూరి, షమున్, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో కరువు పరిస్థితులను పరిశీలించిన

# ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం

### కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించిన సెంట్రల్ టీం

**కర్నూలు డిసెంబర్ 13సీమకిరణం :** కర్నూలు జిల్లాలోని పత్తికొండ, ఆస్పరి, ఆదోని, దేవనకొండ, కోడుమూరు మండలాల్లోని కరువు పరిస్థితులను ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం సభ్యులు నీతి అయోగ్ సీనియర్ రీసర్చ్ ఆఫీసర్ అనురాధ బట్నా, జలశక్తి మంత్రిత్వ శాఖ తాగునీరు,పారిశుధ్య విభాగం అసిస్టెంట్ అడ్వైజర్ సంతోష్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ అండర్ సెక్రెటరీ



సంగీత్ కుమార్ పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. అనం తరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు.. తదుపరి జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్యతో సమావేశం అయ్యా రు.. భవిష్యత్ లో తీసుకోవలసిన కరువు నివా రణ చర్యల గురించి సూచనలు చేశారు..జిల్లాలో మిల్లెట్ పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. క ర్నూలు జిల్లాలో వర్షాభావ పరిస్థితుల వల్ల పత్తి, వేరుశనగ,కంది, టమోటా, ఆముదం మిర ప, ఉల్లి తదితర పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని జాయింట్ కలెక్టర్ తెలిపారు..జిల్లాలో 24 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందని మిగిలిన రెండు మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని జెసి తెలియజేశారు. వ్యవసాయ శాఖకు సంబంధించి 24 మండలాల్లో 290741 మంది రైతులు నష్ట పోయారని, 238230.92 హెక్టార్లలో పంట నష్టం జరిగిందని తెలిపారు.. SDRF కింద రూ.371 కోట్లు, NDRF కింద రూ.205.78 కోట్ల కు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని వివరించారు.ఉద్యాన శాఖ కు సంబంధించి జిల్లాలో 22 మండలాల లో 36,855.33 హెక్టార్లలో 57,365 మంది రైతుల ఉద్యాన పంటలు దెబ్బతిని, రూ. 62.65 కోట్లు నష్టం వాటిల్లిందని జేసీ ఇంటర్ మినిస్ట్రీయల్ అధికారుల కు తెలియజేశారు.సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.


# టీడీపీ ప్రభుత్వ హయాంలో పంచాయతిలకు స్వర్ణయుగం

### ఉత్సవ విగ్రహాలుగా మారిన సర్పంచులు

### నియంత పాలనకు స్వస్తి ప్రజపాలనకు శ్రీకారం చుడుదామని పిలుపునిచ్చిన మాజీ ఎమ్మెల్యే జిల్లా అధ్యక్షులు బి.కె పార్థసారథి

**పెనుకొండ డిసెంబర్ 13 సీమకిరణం** పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గ్రామాల అభివృద్ధి కై సర్పంచ్ ల సమర శంఖరావం కార్యక్రమంలో బాగంగా శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నియోజకవర్గం ఇంచార్జ్ బికె. పార్థసారథి,ఆధ్వర్యంలో సర్పంచ్ లు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీ లు,మాజీ ఎంపీపీలు,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీ లతో సమావేశం నిర్వహించారు అనంతరం పార్థసారథి, మాట్లాడుతూ సర్పంచ్లకు వచ్చే ఆదాయాలతో పాటు అందులో ఉన్న నిధులను కూడా తెరవ వెనుక స్వాహా చేస్తున్నరు. పంచాయితీలకు నిధులు ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అధికార ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలు సహించలేక 20 మంది సర్పంచులు ఆత్మహత్య చేసుకున్న ప్రభుత్వం స్పందించిన పాపాన పోలేదని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు,హయాంలో పురోగమనం చెందితే ఈ మూరు?డు జగన్మోహన్ రెడ్డి,హయాంలో తిరోగమనం చెందాయి,చంద్రబాబు నాయుడు,హయాంలో నరేగా పనులు



సమర్ధవంతంగా అమలు చేసి దేశానికి ఆంధ్రప్రదేశ్ ఆదర్శమయింది అయితే నేడు పంచాయతీలకు గ్రహణం పట్టింది. పట్టణాలతో సమానంగా పల్లెలను కూడా అభివృద్ధి చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి చంద్రబాబు నాయుడు గారిది అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో మరుగుదొడ్లు,వీధుల్లో ఎల్ఈడి బల్బులు ఘనత అప్పటి పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా నారా లోకేష్ బాబు,కి దక్కుతుందని కొనియాడారు. ప్రజల సానుభూతితో గెలిచి ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి గ్రామాలను నిలువ దోపిడీ చేస్తున్న ఈ నియంత పాలన పారద్రోలి ప్రజల పాలనను తిరిగి తెచ్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూషణ్, ప్రస్తుత సర్పంచ్లు,మాజీ ఎంపీపీలు,మాజీ జెడ్పిటిసిలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at Rayalaseema Printers , D.NO.70/108-18-32, Old Kallur, Kurnool. Andhra Pradesh. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830.website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com